www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
16-3-2024

సంపుటి : 20 సంచిక : 185

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మోడీ డంబాచారం



- ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం
- మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. 4

## నేడు మోగనున్న ఎన్నికల నగారా




- షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు

**న్యూఢిల్లీ, మార్చి15 (నినాదం న్యూస్) :** సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్దంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. ➤ మిగతా 2వ పేజిలో..



## బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

- నాగర్ కర్నూలు, హైదరాబాద్ కేటాయింపు
- నాగర్ కర్నూలు నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ
- ఇరు పార్టీల అంగీకారంతో కెసిఆర్ ప్రకటన



**హైదరాబాద్, మార్చి15 (నినాదం న్యూస్) :**పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బిఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది.
➤ మిగతా 2వ పేజిలో..



- కవిత ఫోన్లు, పీఏ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఈడీ
- కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు
- విమానంలో కవితను ఢిల్లీకి తరలింపు

## ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత అరెస్ట్



భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు.

సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్‌కు ముందు ఇఆ అధికారులు.. ఆమెకు అరెస్ట్ వారంట్‌తో పాటు సెర్చ్ వారెంట్ ఇచ్చారు. దీనికి సంబంధించి కవితతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చినట్టు తెలిసింది. కవితను ఢిల్లీ తరలించే అవకాశముంది. ఆప్ నేతలకు సౌత్‌గ్రూపు రూ.100 కోట్లు హవాలా రూపంలో ముడుపులిచ్చింది. తద్వారా మద్యం విధానం తమకు అనుకూలంగా ఉండేలా చూసుకుంది. అరుణ్‌పిళ్లైకి క్రియేటివ్ డెవలపర్స్ భాగస్వాములు, రవిశంకర్ చెట్టి రూ.5 కోట్లకు హైదరాబాద్‌లో భూమి అమ్మారన్న ఆరోపణలున్నా వారెవరూ అరుణ్‌పిలైను కలవలేదు. ఈ ఒప్పందాన్ని ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూప్‌నకు చెందిన శ్రీహరి చర్చలు జరిపి ఖరారు చేశారు. భూమి కొనుగోలు నిమిత్తం సంస్థకు ఒకరు డబ్బులు బదిలీ చేస్తారని చెప్పిన శ్రీహరి.. ఎవరు డబ్బులు బదిలీ చేశారనేది రవిశంకర్ చెట్టికి చెప్పలేదు. అయితే, ఎన్‌గ్రోత్ కాపిటల్ పేరుతో ఫీనిక్స్ గ్రూపునకు చెందిన శ్రీహరి ఆ భూమిని కొనుగోలు చేసినట్లు బుచ్చిబాబు తన వాంగ్మూలంలో చెప్పారు.
➤ మిగతా 2వ పేజిలో..

## ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా


- మూడు ఎంపి సీట్లు గెలవాలన్న ప్లాన్
- కవిత అరెస్ట్‌పై కోమటిరెడ్డి వ్యాఖ్యలు



ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యతిరేక ఓటుతో మూడు సీట్లు గెలవచ్చని మోదీ, షా ఆశ పెట్టుకున్నారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ➤ మిగతా 2వ పేజిలో..

## ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

- ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు
- ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఇంట్లోకి వెళ్లిన హరీష్ రావు, కేటీఆర్ అధికారులతో వాదనకు దిగారు.
➤ మిగతా 2వ పేజిలో..

## కవిత అరెస్ట్ సక్రమమే

- ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్
- పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు
- స్పష్టం చేసిన ఇడి అధికారులు




**హైదరాబాద్, మార్చి15 (నినాదం న్యూస్) :** దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ➤ 2వ పేజిలో..

## కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు కూలాయంటావా

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.



2

- కాంగ్రెస్ వస్తే కరువు వచ్చిందంటావా
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం
- జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

**కరీంనగర్, మార్చి15 (నినాదం న్యూస్) :** మొన్నటి దాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా

## 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యం

- సికింద్రాబాద్‌లో పర్యటించిన కిషన్ రెడ్డి
- ఇడి విచారణకు సహకరించాలి : కవితకు కిషన్ రెడ్డి సూచన



2

## తమది ప్రజాప్రభుత్వం... గడీల పాలన కాదు

- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం
- సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2

## ఇది కచ్చితంగా మీ ఫెయిల్యూర్

- పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం
- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కరువు రాక
- రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు
- వ్యవసాయాన్ని అథఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్
- మీడియా సమావేశంలో హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్, మార్చి15 (నినాదం న్యూస్) :** కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ➤ 2 లో..

## పెద్దపల్లి టిక్కెట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ



- ఇప్పటికే పార్టీలో చేరిన సిట్టింగ్ ఎంపి బొర్లకుంట
- టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్న తాజా ఎంపి
- మాదిగలకే కేటాయించాలని కొందరి డిమాండ్

పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్‌లో చేరినా ఎందుకనో కాంగ్రెస్ జాబితాలో ఆయన పేరు చోటు చేసుకోలేదు. ఆయన కాంగ్రెస్‌లో టిక్కెట్ హామీ పొందిన తరవాతనే చేరారని అంటున్నారు. ఇప్పటికే పలు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పెద్దపల్లి సహా పలు సీట్లపై ఇంకా వివరాలు వెల్లడించలేదు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయనున్న తమ అభ్యర్థులను బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటికే ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంతవరకు తేల్చకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొన్నది.

**పెద్దపల్లి, మార్చి15 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో పెద్దపల్లితో పాటు నాగర్‌కర్నూల్, వరంగల్ నియోజకవర్గాలను షెడ్యూల్ కులాలకు చెందిన వారికి రిజర్వు చేయడంతో కుల సమీకరణాల దృష్ట్యా ఏయే సామాజిక వర్గానికి ఈ మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేయాలనే విషయమై పార్టీ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు పలువురి నాయకుల పేరిట పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో సర్వే కూడా చేయించినట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడినుంచి పార్టీ టికెట్ ఆశించిన టీపీసీసీ కార్యదర్శి, నేతకాని సామాజిక వర్గానికి చెందిన గొమాసే శ్రీనివాస్ నేత తనకు టికెట్ రాదని గమనించి బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన మూడు ➤ మిగతా 2వ పేజిలో..

## ఎలక్ట్రోరల్ బాండ్స్ వివరాల సమర్పణలో తిరకాసు

- ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- వెంటనే బాండ్స్ నెంబర్లతో పాటు వివరాలు అందించాలని ఆదేశం
- విచారణను సోమవారానికి వాయిదా వేసిన ధర్మాసనం

2



# కవిత అరెస్ట్ సక్రమమే

ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ గ ÷ర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ – పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శు క్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం –2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని కోరిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భాను ప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్ కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను కాసేపట్లో ఢిల్లీకి తరలించనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విస్తారా లో రాత్రి 8:45 నిమిషాలకు కవితను ఢిల్లీకి తీసుకెళ్లనున్నారు.

### 17 సీట్లలో విజయం

# సాధించడమే లక్ష్యం

హైదరాబాద్ : తెలంగాణలో 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మరోసారి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి బీజేపీ తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించబోతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో మజ్లిస్?పార్టీని, అసదుద్దీన్ ఒవైసీని ఓడించి బీజేపీ జెండా ఎగురవేస్తాం. పార్లమెంటు ఎన్నికలకు బీజేపీ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వచ్చే ఎన్నికలు ధర్మ యుద్ధం లాంటివి. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. దేశం కోసం, ధర్మకోసం, ప్రజల సంక్షేమం కోసం గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. వచ్చే 5 సంవత్సరాలు మరింత అంకితభావం, సేవాభావంతో పని చేస్తాం. దేశ ప్రజలు కూడా మోదీని మరోసారి ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. ÷–వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాం. దేశంలోని అన్ని సామాజికవర్గాల ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మోదీకి ప్రత్యామ్నాయంగా దేశంలో ఏ పార్టీ కూడా సమర్థత కలిగిన వ్యక్తిని ప్రజల ముందు చూపించే పరిస్థితి లేదు. మోదీ నాయకత్వంలో ప్రజలకు మరో 5 సంవత్సరాలు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కొనసాగిస్తాం. వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 సెక్టార్ల ద్వారా దేశంలో పని చేయబోతున్నాం. మహిళలు, యువకులు, రైతులు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం. బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని' ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోరారు.

### కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు

# కూలాయంటావా

ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చిందని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరీ సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. మొత్తం కాళేశ్వరం సర్వనాశనం అయినా కెసిఆర్‌లో చలనం రాదన్నారు. కెసిఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సాంకేతిక విప్లవాన్ని వ్యవసాయంలో సృష్టించాలని డిగ్రీ వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. నిరుద్యోగం పెరిగి అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని, వ్యవసాయంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని, మహిళలుగా క్షేత్ర స్థాయిలో మరింత రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ మండలంలోని ముగ్దుంపూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో వెనకబడిన తరగతుల నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు శంఖుస్థాపన చేశారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీ విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. కాలేజీని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంజూరు చేయించారని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, ఇక్కడ డంప్ యార్డు ఉండేదని, కాలేజీ నిర్మిస్తున్నామని, ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి నిరంతర పక్రియ అని, ఇది అవసరమని, వ్యవసాయ కాలేజీలో వినూత్న పద్దతులు రావాలని పిలుపునిచ్చారు. కాలేజీ దారికి సహకరించాలని, ఆ తరువాతనే పని ప్రారంభించాలని, అగ్రికల్చర్ రైతు బిడ్డగా ఇక్కడికి కాలేజీ రావడం సంతోషంగా ఉందని, మార్క్‌ఫెడ్ చైర్మన్ గా చేసానని, వ్యవసాయం మీద అవగాహన ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అగ్రికల్చర్ మహిళా కాలేజీలో చదివే విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. నాలెడ్జ్ లేకుండా చదివితే లాభం లేదని, ఫీల్డ్ ఎక్స్ పీరియన్స్ ఉండాలని, వ్యవసాయం మీద అవగాహన ఉండాలని, తక్కువ నీళ్లతో పంటను పండించే పద్ధతులుతో వినూత్న వ్యవసాయాన్ని సృష్టించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు, వ్యవసాయ విద్యార్థులు మారాలని పొన్నం సూచించారు. ఇక్కడ చదువుకొని రైతులకు ఎంతగానో ఉపయోగపడాలని, సెప్టెంబర్ లో వర్షాలు లేకపోవడంతోనే కరువు ఏర్పడిందని, దానికి ఎవరు బాధ్యులు కాదని, కొంత మంది కాంగ్రెస్ కరువు తెచ్చింది అనడం సబబం కాదని హితువు పలికారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెచ్చిన కరువు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి సైదులు, జడ్పిటిసి, ఎంపిటిసి ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత అరెస్ట్

**హైదరాబాద్, మార్చి15 (నినాదం న్యూస్):** ఆ సమయంలో ఫీనిక్స్ గ్రూపునకు సీవోవోగా శ్రీహరి ఉన్నారు. దీంట్లో కవిత భర్త అనిల్‌కుమార్ కూడా భాగస్వామి. కవిత తెలంగాణలో పెద్ద రాజకీయ నాయకురాలు కావడంతో మార్కెట్ రేటు కంటే తక్కువకే భూమి కొనుగోలు చేశారు. దీంతోపాటు కవిత మరో ప్రాపర్టీ కూడా కొనుగోలు చేశారు. 25వేల చదరపు అడుగుల ప్రాపర్టీకి సంబంధించిన పేపర్ వర్క్‌ను బుచ్చిబాబు, శ్రీహరి పూర్తిచేశారు. మార్కెట్ ధర చదరపు అడుగు రూ.1,760 ఉంటే రూ.1,260 మాత్రమే చెల్లించారు. కవితతో గణనీయమైన ఆర్థిక లావాదేవీలున్న వ్యక్తి రవిశంకర్‌తో భూమి కొనుగోలుకు చర్చలు జరిపినట్లు నిర్ధారణకు వచ్చాం. ఇండోస్పిరిట్స్‌లో కవిత తరఫున అరుణ్‌పిళ్లై ప్రతినిధిగా వ్యవహరించి రూ.32.86 కోట్లు అందుకున్నారు. పిళ్లై సూచన మేరకు రూ.25.5 కోట్లు నేరుగా ఇండోస్పిరిట్స్ నుంచి పిళ్లై ఖాతాకు బదిలీ అయ్యాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో మద్యం దుకాణం నిమిత్తం ఎన్‌వోసీ కోసం జీఎంఆర్ గ్రూపునకు చెందిన బీవీ నాగేశ్వరరావుతో మాగుంట రాఘవ, ఎంపీ ఎంస్ రెడ్డి చర్చలు జరిపారు. ఎంఎస్ రెడ్డి వాట్సాప్ సందేశాల ద్వారా ఇది వెల్లడైంది. వ్యాపారంలో భాగస్వాములై ఎన్‌వోసీ ఇవ్వాలని జీఎంఆర్‌ను కోరినట్లు తేలింది. ఇండోస్పిరిట్స్‌లో అరుణ్ పిళ్లై ప్రాక్సీ భాగస్వామి. ఇండోస్పిరిట్స్ నుంచి లాభాలు తన నుంచి కవితకు చేరడంపై అరుణ్‌పిళ్లై సేట్‌మెంట్ల ద్వారా వెల్లడైంది. ఏప్రిల్ 2022లో ఢిల్లీలోని ఓ హోటల్లో విజయ్‌నాయర్‌తో కవిత, అరుణ్‌పిళ్లై సమావేశమయ్యారు. వ్యాపార కార్యకలాపాలు కుంటుపడుతున్న నేపథ్యంలో చెల్లించాల్సిన లంచాలు రికవరీ చేయడంపై చర్చించారు. హోటల్ రికార్డుల దీన్ని ధ్రువీకరించుకున్నాం. దినేష్ ఆరోరా, అరుణ్‌పిళ్ళై వాంగ్మూలాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. కిక్‌బ్యాక్‌ల రూపంలో సొమ్ములు వెనక్కి మళ్లించే పనులను అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై నిర్వహించినట్లు ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలమిచ్చారు. సౌత్‌గ్రూప్ నుంచి కిక్‌బ్యాక్‌లను విజయనాయర్ అందుకుంటున్నారన్నారు. విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని బుచ్చిబాబు ఫోను నంబర్ల ద్వారా చేసిన వాట్సాప్ సందేశాల ద్వారా ధ్రువీకరణ అయింది. దీంట్లో 'వీ'కి డబ్బు కావాలి అంటే విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని అర్థమని బుచ్చిబాబు తెలిపారు. ఢిల్లీ, హైదరాబాద్ హోటళ్లలో జరిగిన సమావేశాల్లో సౌత్‌గ్రూపు నుంచి విజయ్‌నాయర్‌కు డబ్బులు పంపడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు కూడా బుచ్చిబాబు తెలిపారు.

క్రియేటివ్ డెవలపర్స్ ఖాతాకు డబ్బు మళ్లించడం కూడా బుచ్చిబాబు నోట్స్ ద్వారా తెలిసింది. కవిత తరఫున ఇండోస్పిరిట్స్ నుంచి వచ్చిన లాభాలను అరుణ్ పిలకై అందుకొని ఆమె ఆదేశాల మేరకు పెట్టుబడులు పెట్టాల్సి ఉందని ధ్రువీకరణ అయింది. భూముల కొనుగోలులో శ్రీహరి సూచనల మేరకు కవిత తరఫున సొమ్ములు బదిలీ చేయడం వరకే పిళ్లై పాత్ర పరిమితమని తేలింది. అయితే, మే 2022 నుంచి రిజిస్టర్ కాకుండా ఉన్న భూమి 11.10.22న అరుణ్‌పిళ్లై భార్య పేరు మీద రిజిస్టర్ కావడం అరుణ్‌పిళ్లై ప్రయోజనం కోసమేనని, కవితకు లాభదాయకం కాదని దర్యాప్తులో తేలింది. అరుణ్‌పిళ్లై ఆదేశాల మేరకే ఇండో స్పిరిట్స్ నుంచి ఆంధ్రప్రభ పబ్లికేషన్స్, ఇండియా అహెడ్‌లకు రూ.కోటి, రూ.70 లక్షలు బదిలీ చేసినట్లు సమీర్ మహేంద్రు తెలిపారు. దీనికి మద్దతుగా ఎలాంటి రికార్డు లేదు. అయితే, అరుణ్ పిళ్ళై చెప్పినట్లుగా ఈ సంస్థలు ఇండో స్పిరిట్స్ లేదా అరుణ్ పిళ్లైకి ఎలాంటి ఈవెంట్ నిర్వహించలేదు. ఆయా సంస్థలకు ఇచ్చిన సొమ్ము ఇప్పటివరకూ వెనక్కి ఇవ్వలేదు. గౌతమ్ ముత్తాకు అరుణ్‌పిళ్లై బదిలీ చేసిన రూ.4.76 కోట్లు, అభిషేక్‌కు రూ.3.85 కోట్లు బదిలీ రుణం తిరిగి ఇవ్వమని చెప్పినప్పటికీ కాలక్రమేణా ఎలాంటి రుణం లేదని పిళ్ళై పేర్కొన్నారు.

# పెద్దపల్లి టిక్కెట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ

రోజులకే బీజేపీ టికెట్ సాధించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఇకపోతే నాగర్ కర్నూలులో బిఎస్పీకి బిఆర్ఎస్ మద్దతుగా నిలిచింది. బిఎస్పీకి హైదరాబాద్, నాగర్ కర్నూలు సీట్లు కేటాయించారు. వరంగల్‌లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని కెసిఆర్ ప్రకటించారు. మూడు ఎస్సీ నియోజకవర్గాలకు ఇక సీట్లు పూర్తియనట్లే. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలు పర్యటిస్తూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. పెద్దపల్లి టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికే ఇవ్వాలంటూ ఆ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. పలు వేదికల మీద నుంచి వాళు గళం విప్పుతున్నారు. ఈనెల మొదటి వారంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున డప్పుల ర్యాలీ నిర్వహించారు. తాజాగా పెద్దపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. మూడు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా గెలుపు నల్లేరు మీద నడకేనని భావిస్తున్న ఆశావహులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణ, నేతకాని సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ పి సుగుణకుమారి, పార్టీ నాయకులు ఊట్ల వరప్రసాద్, ఆసంపల్లి శ్రీనివాస్, గజ్జెల కాంతం, పెర్క శ్యామ్ తదితరులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వరంగల్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల్లో ఏ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇస్తారో, దానిని బట్టి ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశా లున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఆయన కూడా పార్టీ టికెట్ కోసం సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు. గడ్డం వివేక్ తన కుమారుడికి టికెట్ ఇప్పించుకునేందుకు పార్టీ అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తీసుకవస్తున్నట్లు సమాచారం. వంశీకృష్ణకే టిక్కెట్ ఇచ్చే విషయమై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతున్నది. పార్లమెంట్ ఇన్‌చార్జ్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాత్రం మాజీ ఎంపీ సుగుణకుమారి అభ్యర్థిత్వంపై మొగ్గు చూపుతున్నారని తెలుస్తున్నది. ఊట్ల వరప్రసాద్, ఆసంపెల్లి శ్రీనివాస్‌లు కూడా శ్రీధర్‌బాబు ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంపీ వెంకటేశ్ నేతకు టికెట్ ఇప్పించేందుకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు పట్టుబడుతున్నట్లు సమాచారం. పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని అభ్యర్థిని ఎంపిక చేసే నిర్ణయాన్ని అధిష్ఠానానికే వదిలేసినట్లు తెలుస్తున్నది. అభ్యర్థి ఎవరనేది ఇప్పటి వరకు తేల్చకుండా పార్టీ అధిష్ఠానం జాప్యం చేస్తుండడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొన్నది. అలాగే మిగతా సీట్లపైనా స్పష్టత రావాల్సి ఉంది.

# నేడు మోగనున్న ఎన్నికల నగారా

లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్–మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు



ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు బిఎస్పీ అధినేత్రి మాయావతి కూడా అంగీకరించింది. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు. ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తారు. హైదరాబాద్‌లో ఎవరన్నది బిఎస్పీ ప్రకటించాల్సి ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.

ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చేవెళ్ల– కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్– కడియం కావ్య
జహీరాబాద్– గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్– బాజిరెడ్డి గోరవర్ధన్ రెడ్డి, ఖమ్మం– నామా నాగేశ్వర్‌రావు
మహబూబాబాద్– మాలోత్ కవిత, కరీంనగర్– బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి– కొప్పుల ఈశ్వర్
మహబూబ్‌నగర్– మన్నె శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి– రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్– ఆత్రం సక్కులను ప్రకటించారు. ఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. వంద రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. రుణమాఫీని అటకెక్కించిందని...

రుతుభరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి పథకాల ఊసెత్తడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భర్తీచేసిన 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. తాగునీళ్లకు కరువొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదన్న బీఆర్ఎస్ నేతలు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమవుతుందని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో ...

మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ద ప్రకటనలతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ భీడు భూములతో దర్శనమిస్తుంది. కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లు తున్నారు. అర్ధరాత్రి కరెంటు కోసం రైతులు పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అని విమర్శించారు. 'బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోగలం. నాగర్ కర్నూలు ఎంపీ స్థానాన్ని గెలిపించి కేసీఆర్‌కి బహుమతిగా ఇద్దాం అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

హైదరాబాద్ : ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు తెలిపి ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారంటూ నిలదీశారు. అధికారులు కోర్టుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ కావడంతో ఆమె ఇంటి దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కవిత ఇంటి ముందు బీఆర్ఎస్ శ్రేణుల నిరసనకు దిగడంతో భారీగా పోలీసులు మోహరించారు. కవిత ఇంటికి కేటీఆర్, హరీష్‌రావు చేరుకున్నారు. రాత్రి 8.45 నిమిషాలకు కవితను ఢిల్లీకి తరలించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కవిత నివాసం వద్ద నిరసనకు దిగిన ఆమె అనుచరులు బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈడీ ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. చట్టానికి వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తోంది. రాజకీయంగా కేసీఆర్, భారాసను బలి చేయడానికి నరేంద్రమోదీ కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారు. ఇదో విఫలప్రయత్నం. ఎట్టి పరిస్థితుల్లో మా పార్టీ నేతలు ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు. దీనిపై ప్రజాక్షేత్రంలో రాజకీయంగానే ఎదుర్కొంటాం. చట్ట పరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ఎమ్మెల్సీ కవితకు భారాస పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని మాజీ మంత్రి, భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కేసు కోర్టులో ఉండగా.. దాడులు ఎలా చేస్తారంటూ బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాది సోమ భరత్ కుమార్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కవిత కేసు పెండింగ్‌లో ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ అధికారులు కవిత ఇంటికి ఎలా వస్తారు?. ఢిల్లీ నుంచి ఈడి అధికారులు ఇలా రావడం కరెక్ట్ కాదు. ఎలాంటి చర్యలు తీసుకోమని కోర్టులో ఈడీ చెప్పింది. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత కేసు విచారణ ఉందని తెలిపారు.

## ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా

నల్గొండ : శనివారం ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు కవిత ఇంటి మీద ఐటీ, ఈడీ, సీబీఐ పోలీసులతో మోదీ, అమిత్ షా దాడి చేయించి అరెస్టు జేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక నేతలను అరెస్టు చేసిన సమయంలో కవితను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మోదీ, అమిత్ షా రైడ్స్, మ్యాచ్ ఫిక్స్ చేస్తున్నారని అన్నారు. మోదీ, కేడీ గల్లీలో కొట్లాడుకుంటారని ఢిల్లీలో దోస్తులవుతారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షల కోట్లకు పడగెత్తిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతు న్నారని తాము ప్రశ్నిస్తే ఇన్నాళ్లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇక తెలంగాణలో ఉండదని.. బీజేపీ రెండు ఎంపీ సీట్లను కూడా రాష్ట్రంలో గెలవదని అన్నారు. నల్లధనాన్ని పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారని ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతీ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. కుల, మత ఘర్షణల పేరుతో మళ్లీ మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో తమకు 14 నుంచి 15 ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని.. సెక్యులర్ పార్టీనే అందరినీ సమానంగా పాలిస్తుందని చెప్పారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వేల కోట్లు ఖర్చు పెట్టి గెలవాలని చూసినా.. ప్రజలు తమను గెలిపించారని చెప్పారు. ఇండియా కూటమిలో రాహుల్ గాంధీనే ప్రధాని అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## ఎలక్టోరల్ బాండ్స్ వివరాల సమర్పణలో తిరకాసు

**న్యూఢిల్లీ, మార్చి15 (నినాదం న్యూస్) :** ఎలక్ట్రోరల్ బాండ్స్ కేసులో ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో తమ ఆదేశాలు పాటించలేదంటూ ఎస్‌బిఐకి సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం నోటీసులు జారీచేసింది. బాండ్స్ వివరాలు వెల్లడించిన ఎస్‌బిఐ.. ఆ బాండ్స్ నెంబర్లను అందజేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్స్ నెంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికిచ్చారన్న విషయం తెలియడం లేదని రాజ్యాంగ ధర్మాసనం ఫైర్ అయ్యింది. అన్ని వివరాలను వెల్లడించాలని గతంలో ఇచ్చిన తీర్పులో వెల్లడించినా.. ఎస్‌బిఐ పట్టించుకోకపోవడంతో సీజేఐ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం. అప్పటిలోగా ఎస్‌బిఐ వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, సీల్డ్ కవర్‌లో గతంలో ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు.. సీల్డ్ కవర్‌లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో శనివారం సాయంత్రం 5గంటలకల్లా ఉంచాలని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘానికి అందించిన వివరాలు సరిగా లేవని అసహనం వ్యక్తం చేసింది. అన్ని వివరాలు చెప్పాలని గతంలో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసినా.. అందుకు విరుద్ధంగా వ్యవహరించా రన్నారు సీజేఐ చంద్రచూడ్. ఈ నెల 18లోగా అన్ని వివరాలు ఈసీకి ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించారు. మరోవైపు గతంలో సీల్డ్ కవర్ లో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని సూచించింది సుప్రీంకోర్టు. సీల్డ్ కవర్ లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ తన వెబ్ సైట్ లో రేపు సాయంత్రం 5 గంటల వరకు ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈలోగా తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించింది.

## ఇది కచ్చితంగా మీ ఫెయిల్యూర్

ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు.



# ఫర్నీచర్ మాల్.. నిబంధనలు నిల్

**పిల్లి కళ్లు మూసుకుంటే ఎలుక నాట్యమాడిందన్న చందంగా మారింది రామగుండం నగర పాలి అధికారుల పరిస్థితి. ఉదాసీనతో ? లేక ముడుపుల మహాత్యమో గాని ఇక్కడి కొన్ని వాణిజ్య సంస్థలు,వ్యక్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న స్థానిక కొన్ని వ్యాపారాల మూలంగా నగరపాలి ఖజానాకు భారీగా గండిపడుతోందనే విమర్శలున్నాయి.టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ మొదలగు విభాగాలపై అత్యధిక ఆరోపణలు రాగా, స్థానిక మార్కండేయ కాలనీలో వెలసిన ఓ అతిపెద్ద ఫర్నీచర్ మాల్ వ్యవహారంలో శానిటరీ విభాగం తీవ్ర ఆరోపణలు ఎదుర్కుంటోంది.**

**- గోదావరిఖని మార్చి 15 ( నినాదం న్యూస్ ) :**

- 'ఖని'లో ఓ వ్యాపారి ఇష్టారాజ్యం.. అధికారుల చోద్యం
- ఇకపై నో ట్రాఫిక్ ఫ్రీ మార్కండేయ కాలనీ

### లక్షల్లో వ్యాపారం, అధికారుల ఉదాసీనం....

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలో సాగరిక ఫర్నిచర్ మాల్ అండ్ ఎలక్ట్రానిక్స్ పేరుతో శుక్రవారం ఓ వ్యాపార మాల్ అత్యంత అట్టహాసంగా ప్రారంభమ య్యింది. మార్కండేయకాలనీ రహదారినానుకుని సుమారు రెండువేల పై చిలుకు ఎస్ ఎఫ్టీ విస్తీర్ణంలో ఉన్న సదరు ఈ భవనంలో ఒక్క కారు నిలిపేందుకు కూడా పార్కింగ్,ఫైర్ సేఫ్టీవంటి సౌకర్యాలేవీ అందుబాటులో లేవు. మాల్ లో ఫర్నిచర్ తో పాటు ఎలక్ట్రానిక్ గూడ్స్ సైతం నిలువ ఉంచుతారుకనుక ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రం మాదిరి ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే చుట్టూ నివాసేలే గనుక ప్రాణనష్టమూ లేకపోలేదు. సదరు ఫర్నిచర్ మాల్ కు వచ్చే వినియోగదారులు వారి వారి వాహణాలను ఇకపై అనివార్యంగా రోడ్డుపై నిలుపుకోవాల్సిందే. దీంతో ఆ దారిగుండా వెళ్లే ప్రయాణీకులు, వాహణదారులకు ప్రమాదంతో పాటు తీవ్ర ప్రయాణ అంతరాయం సైతం కలిగే పరిస్థితినెలకొంది.గోదావరిఖని పట్టణంలోనే అత్యంత ట్రాఫిక్ ఫ్రీ రహదారిగా పేరున్న ఈ ఒక్క అంతర్గత దారిసైతం ఈ మాల్ మూలంగా ఆ గుర్తింపు కోల్పోనుంది. అందుకే ఏ వ్యాపార సంస్థయినా ప్రారం భానికి ముందే తగిన వసతులు, సౌకర్యా లను చూపి ట్రేడ్ లైసెన్స్ పొందాల్సి ఉం టుంది. అలాంటివేవీ లేకుండానే ఈ మాల్ ప్రారంభమయి నట్లుగా తెలిసింది. కాగా నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఏర్పాటు చేసిన సదరు మాల్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని తగిన వసతులు సమకూర్చేలా సంబంధిత అధికారులు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

### నిబంధనలివి ....

వాణిజ్య భవనాలైతే ప్రతి 100 చదరపు మీటర్ల అంతర్నిర్మిత ప్రాంతానికి గాను ఒక కార్ పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలి. అయితే,ఢిల్లీలో నైతే 2021 మాస్టర్ ప్లాన్ ప్రకారం వాణిజ్య భవనాల కోసం ఫ్లోర్ ఏరియాలో 40 చదరపు మీటర్లకే కనీసం ఒక కార్ పార్కింగ్ స్థలాన్ని తప్పనిసరిగా ఉంటుంది. అదే షాపింగ్ మాల్ విషయానికొస్తే 100 చ.మీటర్ల బిల్ట్ అప్ ఏరియాకోసం మూడు కార్లకు సరిపడ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శ కాలున్నాయి. అలాంటిది వేలాది ఎస్ ఎఫ్టీ విస్తీర్ణంలో వెలసిన సదరు మాల్ లో పై నిబంధనలేవీ పాటించకపోవటం సంబం ధిత అధికారులెవరూ స్పందించకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది.

### ఎటువంటి లైసెన్సూ పొందలేదు.....

శానిటరీ ఇన్స్ పెక్టర్ నాగభూషణం మార్కండేయకాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన సాగరిక ఫర్నిచర్ మాల్ బాధ్యులు ఎటువంటి నూతన ట్రేడ్ లైసెన్సు తీసుకోలేదు. పాత లైసెన్సు పైనే కొనసాగిస్తున్నట్లు తెలిసింది. పరిశీలన జరుపుతాం.

### కాంగ్రెస్ పాలనంటేనే అవినీతిమయం

**రఫిక్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,
కో ఆప్షన్ మెంబర్, రామగుండం నగరపాలక సంస్థ**



ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరి పాలన, యంత్రాంగం పట్ల చిత్తశుద్ధిలేదు. కార్పోరేషన్ మొత్తం అవినీతిమయ మైంది.వ్యక్తిగతంగా ఆయా విభాగాల అధికారులు అమ్యామ్యాలు పొందుతూ బల్దియా ఖజానాకు గండికొడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షంపై కక్షపూరిత చర్యలు మానుకుని యంత్రాంగాన్ని గాడిలో పెట్టి ప్రజా సమస్యలపై దృష్టిసారించాలి.

## రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...




**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్ ):** రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు జరిగింది. పాత కార్యవర్గం యొక్క కాల పరిమితి ముగిసినందున, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా దాసరి రాజేశ్వరరావు, కార్యదర్శిగా మొహమ్మద్ మొయినుద్దీన్, కార్యనిర్వాహక అధ్యక్షుని గా టీ వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శిగా శీలం మల్లేశం, సహాయ కార్యదర్శులుగా ఏం పరశురాములు, జి మొగిలి, బి సమ్మయ్య, డి సారంగపాణి, ఎస్ రామచందర్, ఎస్ రాజయ్య కోశాధికారిగా బి విద్యాసాగర్ సహాయ కోశాధికారిగా ఎండి ఖాదర్ ఖాన్ గౌరవ సలహాదారులుగా జి చంద్రయ్య, పి మాణిక్యాలరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో దాదాపు 80 మంది సభ్యులు హాజరైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దాసరి రాజేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్స్ అందరికీ అందుబాటులో ఉంటానని, వారికి కావలసిన మౌలిక సదుపాయాలు, బ్యాంక్ కార్యకలాపాలు గాని రైల్వే ఆసుపత్రిలో వైద్య సేవల విషయంలో గానీ తాను అందుబాటులో ఉండి సభ్యులందరికీ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంసిపిఐయు అభ్యర్థిగా వస్కుల మట్టయ్య.

**మిర్యాలగూడ, మార్చి 15( నినాదం న్యూస్):** హైదరాబాద్ ఓంకార్ భవన్ బిఎన్ హాల్లో బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ జనరల్ బాడీ సమావేశంలో నల్లగొండ పార్లమెంటు స్థానానికి బిఎల్ఎఫ్ బలపరి చిన ఎంసిపిఐయు అభ్యర్థిగా వస్కుల మట్టయ్యను ప్రకటించింది.



ఎంసీపీఐ యు కేంద్ర కమిటీ సభ్యులు మట్టయ్య మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన ఎంసీపీఐయు జాతీయ కార్యదర్శి అశోక్ ఓంకార్, బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, ఎంఎ పీఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగొని రవి, కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, ఎస్కె నజీర్ ఎంసీపీఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు సైదమ్మ కాశీ గోపి సోమన్నకు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్దికాయల ఓంకార్ వారసునిగా నల్లగొండ ఎంపీగా రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలను కోరారు.

## భానుడు భగ..భగ.. జాగ్రత్తలపై అవగాహన
### డాక్టర్ పూజారి కిషోర్ కుమార్..



**పరకాల మార్చి 15 (నినాదం న్యూస్) :** నడికూడ మండలం లోని మారుతి గార్డెన్స్ లో శుక్రవారం మం డల గ్రామీణ వైద్యు లకు వేసవిలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్. పూజారి కిషోర్ కుమార్ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు కార్మికులు ఎండలో పనుల నిమిత్తం వెళ్లి ఎండ తాకిడికి డిహైడ్రేషన్ కు లోనై పడిపోతూ ఉంటారు. అలా జరగకుండా ముందస్తుగా వ్యవసాయ పనులకు వెళ్లే ముందు మరియు ఇతర పనులపై బయటికి వెళ్లే వారు వెంట వాటర్ బాటిల్స్ తీసుకెళ్లాలని, అలాగే ఎక్కువగా నీరు తాగాలి, నిమ్మ రసం, పండ్ల జ్యూసులు, మజ్జిగ ఎక్కువగా తీసుకునేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. అలాగే గ్రామీణ వైద్యులు పేషంట్ల పట్ల అప్రమత్తం గా ఉండాలని, పేషెంట్ కండిషన్ తెలుసుకొని సంబంధిత ఆసుపత్రికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యం పి, మరియు పి యం పి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్, ఉపాధ్యక్షులు చీరాల శ్రీనివాస్ మరియు మండలంలోని పలు గ్రామాల ఆర్ యం పి లు పాల్గొన్నారు.

## బట్టి విక్రమార్కను కలిసిన డిప్యూటీ మేయర్



**హైదరాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):** శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కని జ్యోతి రావు పూలే ప్రజాభవన్‌లోని వారి క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 15 (నినాదం న్యూస్)** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు తెలిపారు. శు క్రవారం కలెక్టర్ వెబిక్స్, ద్వారా డిఆర్డిఓ ,డీఈవో, ఎంపీడీవో ,ఎంపీవో, ఎంఈఓ, ఏపిఎం,



ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గ్రామ సమైక్య , పట్టణాలలో ఏరియా సమాఖ్య అధ్యక్షురాలు ఈ కమిటీలకు అధ్యక్షులుగా వ్యవహరిస్తారని కమిటీల పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు, విద్యను మెరుగుపరచడానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. జిల్లాలో 584 పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# బ్యాంకుల పనితీరు భేష్

### డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క.. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటి 40 వ త్రైమాసిక సమీక్ష

**హైదరాబాద్ మార్చి 15 ( నినాదం న్యూస్) :** వివిధ లక్ష్యాలను సాధించటంలో బ్యాంకుల ప్రయత్నాలు ప్రశంసనీయంగా ఉన్నాయని తెలంగాణ డిప్యూటీ సియం మల్లు బట్టి విక్రమార్క ప్రశంసించారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ 40 వ త్రైమాసిక సమీక్షకు ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముక్యాతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖాతాలలో ఎన్‌పిఎలు చాలా తక్కువగా ఉన్నందున, స్వయం సహాయక బృందాలపై సైతం ఎక్కువ దృష్టి పెట్టడంలో బ్యాంకుల మద్దతును కోరారు. ఇంకా, మరిన్ని మైక్రో ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ లింక్ చేయబడాలని, ఇది దృష్టాంతంలో గణనీయమైన మార్పును తీసుకువస్తుందని తెలియజేశారు. ప్రాధాన్యతా రంగ రుణాల దృక్కోణం నుండి, బలహీన వర్గాలకు వ్యవసాయం, గృహనిర్మాణం, విద్యా రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతా రంగ రుణాలలో బ్యాంకులు మరింత బహిర్గతం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర సామాజిక అభివృద్ధి భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సహాయ సహకారాలు బ్యాంకులకు అందిస్తామని బట్టి హామీ ఇచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంకులు వివిధ పరిమితులలో అవశేష లక్ష్యాలను




సాధించాలనే కోరికను ఆయన వ్యక్తం చేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 మొదటి మూడు త్రైమాసికాలలో తెలంగాణలోని బ్యాంకుల పనితీరును ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ఈ క్రింది విధంగా అందించారు: 23-24లో ఇప్పటివరకు బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.72,795 కోట్లు పెరగగా, మొత్తం డిపాజిట్లు రూ.7,55,800.60 కోట్లు ఉన్నట్లు తెలిపారు. బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు రూ. 1,40,293 కోట్లు అన్ని బ్యాంకుల అడ్వాన్సులు రూ. 9,54,189.83 కోట్లుసిడి నిష్పత్తి 100 శాతం పైన కొనసాగుతోందని త్రైమాసికంలో ఇది 124.22 శాతం నుండి 126.25 శాతానికి పెరిగిందని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ 3 త్రైమాసికాలలో, బ్యాంకులు వార్షిక లక్ష్యాలలో 67.41శాతం సాధించడం ద్వారా రూ.49,501 కోట్ల స్వల్పకాలిక ఉత్పత్తి రుణాలను పంపిణీ చేశాయన్నారు. బ్యాంకులు అగ్రికి ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్‌గా రూ.37,769 కోట్లు పంపిణీ చేశాయి. మిత్రపక్షం, అగ్రి. ఇన్ఫ్రా మరియు అగ్రి. 96.04 శాతం లక్ష్యాలను సాధించే అనుబంధ కార్యకలాపాలుగా వర్ణించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా రంగం కింద బ్యాంకులు రూ.624 కోట్ల విద్యా రుణాలు మరియు రూ.2890 కోట్ల గృహ రుణాలు పంపిణీ చేశాయి.అదేవిధంగా ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం కింద, బ్యాంకులు రూ.7895 కోట్లను మంజూరు చేసి వార్షిక లక్ష్యాలలో 74శాతంసాధించాయన్నారు. బ్యాంకులు కలిసి రూ. 1,79,614.11 కోట్లు ప్రాధాన్యతా రంగం కింద రుణగ్రహీతల యొక్క వివిధ విభాగాలకు, 96.92శాతం లక్ష్యాలను సాధించినట్లు నమోదు చేసిందని తెలిపారు. అదేవిధంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాలతో మమేకమై బ్యాంకులు నిర్వహిస్తున ఇతర విధివిధాలు,లక్ష్యాలను రాజేష్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక శాఖ) కె రామకృష్ణారావు, ఐఎఎస్, నాబార్డ్ జిఎం పి టి ఉష, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం టి జగదీష్ కుమార్ ఎస్ ఎల్ బిసి తెలంగాణ జనరల్ మేనేజర్ అండ్ కన్వీనర్ దేబాశిష్ మిత్రా తన ధన్యవాదాలతో సమావేశం ముగించారు.

## విద్యుత్ శాఖ కల్చరల్ పోటీలో మడిపల్లి వాసికి బహుమతి

**జమ్మికుంట, మార్చి15( నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ నిర్వహించిన కల్చరర్ పోటీలలో జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య రాష్ట్రస్థాయిలో రెండు బహుమతులను గెలుపొందారు.. తెలం గాణ ట్రాన్స్కో డిస్కం ఇంటర్ సర్కిల్ కల్చరల్ ఈవెంట్ లో మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య విద్యుత్ శాఖ లో ఉద్యోగం చేస్తూ కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గొన్నారు.. రాష్ట్ర స్థాయిలో మోనో ఆక్షన్ ఈవెంట్ లో మొదటి బహుమతి అందు కున్నారు.. ఫ్యాన్సీ డ్రెస్ స్టేట్ లెవెల్‌లో మూడవ బహుమతి అందుకున్నారు..కాగా ఈ సంవత్సరం రెండు బహుమతులు గెలుపొందారు.. ఇందుకుగాను గ్రామ ప్రజలు తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సూపరిండెట్ ఇంజనీర్ యాదగిరి, శ్రీకాంత్, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీలత, స్పోర్ట్స్ అండ్ కల్చర్ ఆఫీసర్ జగన్నాథ్ పాల్గొన్నారు..

**Change of Name**

I **Kothakonda Kavitha** (old name) W/O Gande Praveen Kumar Resident of 17-1-27, Mothkulagudem, Jammikunta, Karimnagar District Telangana state.I have changed my name is **Gande Devarshini** ( New name) W/o Gande Praveen Kumar here after my name is known as Gande Devarshini W/o Gande Praveen Kumar.

**DECLARATION**

I, the undersigned **SRI RAMOJU RAJESH,** S/o: Ramesh, H.No.21-33/145, Malkaram, Jawahar Nagar, Kapra mandal, Medchal Malkajgiri Dist - 500087, T.S. I have here in to subscribed my former name **S.R.BABU** and whereas my name is recorded as **SRI RAMOJU RAJESH** and the same is recorded in my Aadhaar Card & Pan Card. I Submit that both these names **"S.R.BABU" & "SRI RAMOJU RAJESH"** belongs to one and the same person i.e. myself only. for all future purposes.

# వైభవంగా దేవతా విగ్రహాల శోభాయాత్ర.......





**కోదాడ,మార్చి 15(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై శ్రీ కోదం డరామ స్వామి దేవాలయం పునర్నిర్మాణమై విగ్రహ ప్రతిష్ట లకు సిద్ధమైంది ఈనెల 16 నుండి 20 వరకు విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మాలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో ప్రతిష్టించనున్న సీత లక్ష్మణ సమేత కోదండ రాముని విగ్రహాలు అన్నపూర్ణ సమేత బోలా లింగేశ్వర స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీకృష్ణుడు ఆంజనేయ స్వామి ఆల్వా రులు తదితర విగ్రహాలను పట్టణంలోని నాగు బండి రామ్మూర్తి నగర్ నుండి ప్రధాన రహదారిపై శోభాయాత్ర నిర్వహిస్తూ దేవా లయ ప్రాంగణానికి చేర్చారు ఈ శోభాయాత్రకు పట్టణానికి చెందిన లిఖిత హెూమ్స్ చైర్మన్ పందిరి రాజశేఖర్ సహక రించినట్లు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా రంగనాథులు తెలిపారు శనివారం నుండి జరగనున్న కార్యకలాపాల్లో యజ్ఞ యాగాదులలో పట్టణ ప్రజలు భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ శోభాయాత్రలో విగ్రహ ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు వెంకటనా రాయణ పైడిమర్రి నారాయణరావు పందిరి సత్యనారాయణ మేళ్లచెరువు కోటేశ్వరరావు గరిడేపల్లి లక్ష్మణరావు పట్టణ ప్రముఖులు తెల్లాకుల వెంకటేశ్వర్లు ఇరుకుల్లా చెన్నకేశవరావు ఇమ్మడి రమేష్ గరిన శ్రీధర్ బొలిశెట్టి కృష్ణయ్య భక్తులు పాల్గొన్నారు.

## అడ్లూరి అందించిన నిధులతో ఎంపీటీసీ సిసి రోడ్డు నిర్మాణం



**ధర్మారం మార్చి 15 (నినాదం న్యూస్):** మండలంలోని నరసింగాపూర్‌లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ 5 లక్షల నిధులు ఇవ్వగా పత్తిపాక, నర్సింగాపూర్ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్‌రెడ్డి ఈరోజు సిసిరోడ్డుకు నిధులు వినియోగిస్తుఈరోజు పనులు ప్రారంభించారు. కార్యక్ర మంలో సురగంటి గోపాల్ రెడ్డి బద్దం తిరుపతిరెడ్డి, గుండా రవీందర్ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి కాశిరెడ్డి మల్లారెడ్డి సొరగంటి మల్లారెడ్డి కొమ్మల తిరుపతిరెడ్డి పంబాల సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE CUM IV ASSISTANT SESSIONS JUDGE: R.R. DISTRICT AT: L.B. NAGAR**

O.S. No. 3025 of 2019

**Between:**
**Mukesh Gupta & another**
...Plaintiffs
And
**Naresh Singh**
...Defendants

**To,**
**Naresh Singh,** S/o. late Sukdev Singh,
Aged about: 33 years, Occ: Business,
R/o. H. No. 13-1-921/A, Mangalhat,
Hyderabad.

**NOTICE**

Please take notice that the above named Plaintiffs have filed the above suit for recovery of possession and the same is posted on 18-04-2024. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court on 18-04-2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.

**By the Order of the Court**

Pawan Kumar Agarwal
Advocate
Counsel for the Petitioners
Phone: 9246530236

## సంపాదకీయం

# సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి !

తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేకంటే..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అంటే బాగుంటుంది. యువకుడైన రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలసి చేస్తున్న పాలనాతీరు పట్ల ప్రజల్లో ఓ నమ్మకం..భరోసా పెరిగింది. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఏవగింపు కలిగిలా... వారిని మరింత అసహ్యించుకునేలా చేస్తున్నాయి. చేసిన అప్పుల గురించి, అక్రమాల గురించి కాకుండా ఎదురు దాడితో చేస్తున్న విమర్శలు సామాన్యుల్లో బిఆర్ఎస్ వారిపట్ల మరింత అసహ్యం కలుగుతోంది. మేడిగడ్డపై కెసిఆర్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆయనలోని అసహనం బయటపడింది. మేడిగడ్డ కుంగిపోతే... బాధ్యతారహితంగా మాట్లాడారు. ఇంతకన్నా దారుణం ఉండదు. పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం శోచనీయం. అసెంబ్లీకి రాకుండా టివిల్లో చర్చ చేస్తానని చెప్పడం ఆయన అసహనానికి పరాకాష్టగా చూడాలి. హరీష్‌రావు, కెటిఆర్, కవితలు కూడా చేస్తున్న విమర్శలు ప్రజల్లో ఇప్పుడు బాగా చర్చగా మారాయి. రచ్చబండ చర్చల్లో రేవంత్ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న హామీలపై బాగా చర్చ సాగుతోంది. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు అన్నది గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సిలిండర్ కూడా మహిళలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమంగా చెప్పుకోవాలి. అందుకే బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర వ్యతిరేకత మొదలయ్యింది. గతంలో ఉన్న సానుభూతి కూడా పోగొట్టుకుంటున్నారు. మేమే తెలంగాణ తెచ్చామని ఇప్పటికీ చెప్పు కోవడం సిగ్గుచేటు. ప్రజలంతా కలిసి పోరాడితేనే తెలంగాణ వచ్చింది. కేవలం కెసిఆర్ పోరాడితే రాలేదని గుర్తించలేకపోతున్నారు. అధికారం పోవడంతో ఉండలేకపోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తో పాటు, మంత్రులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. అదేపనిగా బిఆర్ఎస్‌ను వారు విమర్శలు చేయడం లేదు. కేవలం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు విమర్శలపై మాత్రమే ఖండిస్తున్నారు. అప్పులు ఎలా జరిగాయో ప్రజలకు వివరిస్తున్నారు. ఇక వందరోజుల పాలన అంతా సజావుగా సాగుతోంది. అయితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి , ఆయన టీమ్ కేవలం వారు హామీ ఇచ్చిన పనులను మాత్రమే చేసి చూపారు. కానీ హామీ ఇవ్వని పనులు గ్రామాల్లో కోకొల్లలు. మంత్రులు ఎవరికి వారు వారి శాఖల్లో ఉన్న సమస్యలపై స్పందించాల్సి ఉంది. ప్రధానంగా పంచాయితీల్లో అంటే..గ్రామాల్లో ఇంటి వారసత్వం కొడుకులు లేదా కూతుళ్లకు బదిలీ అయ్యేది. తండ్రి చనిపోగానే ఓ తెల్ల కాగితం రాస్తే..బదిలీ చేశారు. ఈ పద్దతిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసింది. గ్రామాల్లో ఇళ్లను కూడా తండ్రి మరణానంతరం బదిలీ చేసుకునేలా ఉన్న వెసలుబాటును పునరుద్దరించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో అటెండర్ దగ్గర నుంచి ఇవో వరకు లంచాలు మేయనిదే పనులు చేయడం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకుని కఠిన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామస్థాయిలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్లాస్టిక్, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ మోరీల్లో, రోడ్లపై వేశాక..పారిశుద్ధ సిబ్బందితో ఎత్తివేయించడం కన్నా...వారు చెత్తా చెదారంతో పాటు ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయట వేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిని తక్షణ కర్తవ్యంగా స్వీకరించాలి. ఇకపోతే గతంలో వైఎస్ అధికారంలో ఉన్నా తరవాత కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, పదేళ్ల కెసిఆర్ పాలనలో దేవాదాయ భూములు అన్యాకాంతం అయ్యాయి. కౌలుకు తీసుకున్న దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదు. కొన్నిచోట్ల కౌలుదారులు ఎమ్మార్వోల ను మేనేజ్ చేసి తమ పేరున పట్టాలుగా రాయించుకున్నారు. ధరణిలో ఎక్కించుకున్నారు. ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుంటే ధూపదీప నైవేద్యాలకు డబ్బులు విదల్చాల్సిన అవసరం రాదు. ఇకపోతే కోతుల భయంతో ప్రజలు గ్రామాల్లో పంటలు వేయాలంటే భయపడుతున్నారు. ఇళ్లల్లో పాదులు కూడా పెట్టుకోవడం లేదు. ఇంటిముందున్న చెట్లను నరికేస్తున్నారు. ఇళ్లకు గేట్లు వేసుకుని కూర్చుఉంటున్నారు. ఇది ఓ ప్రధాన సమస్యగా మారింది. కుక్కల బెడదీ తీవ్రంగా ఉంది. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. కోతుల బెడదను తొలగించేందుకు లేదా తరలించేందుకు మార్గాలను అటవీశాఖ ఆలోచన చేయాలి. ఇది యువతకు ఉపాధిగా కూడా మార్చవచ్చు. దీనిపై మంత్రి కొండా సురేఖ ఆలోచన చేయాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీతలు ఎక్కడా జరగలేదు. మిషన్ కాకతీయ పేరుతో నిధులు మింగారు. అలాంటి చెరువులను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పునరుద్దరించాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా ముఖ్యంగా గమనించాలి. గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలి. నగరం నుంచి వెలపలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు , సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కొన్ని సమస్యలు మాత్రమే. ఎందుకంటే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించి,. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగింది. ప్రజలు ఎక్కువగా తమ వ్యక్తిగత సమస్యలే ప్రస్తావిస్తారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించే పనిని పార్టీపరంగా చేయాలి. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు అమలవుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే రేవంత్ సర్కారు దృష్టి పెట్టింది. అలాగే గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి, పరిష్కరిస్తే మంచిది. ముందుగా మంచినీటి సమస్యలతో పాటు, సాగునీటి సమస్యలు కూడా పరిష్కరించాలి. అవినీతికి ఆస్కారం లేని పాలనపై దృష్టి సారించాలి. ప్రజల్లో అప్పుడే మరింత విశ్వాసం కలుగుతుంది.

# తెలుగు తొలి నిఘంటువు కర్త మామిడి వెంకయ్య




ఆంధ్ర దీపిక పేరుతో మామిడి వెంకటార్యులు రాసిన నిఘంటువు తెలుగు భాషా చరిత్రలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. 1806 మేలో పాశ్చాత్య పద్ధతిలో, ఆధునిక ప్రణాళికతో అకారాది క్రమంలో తొలి తెలుగు నిఘంటువును రాసిన ఘనత మామిడి వెంక య్యకే దక్కింది. ఆయన సంస్కృతంలో రచించిన శబ్దార్థ కల్ప తరువు మొదటగా అచ్చయిన సంస్కృత నిఘంటువు, ఆంధ్ర లక్షణం, పర్యాయ పదాల రత్న మాల, శకట రేఫ లక్షణం, విశేష శబ్ద చింతామణి తెలుగు వ్యాకరణ గ్రంథాలను రచించారు. తెలుగు వ్యాకరణంలో దంత్య తాలవ్యాలను వెంకటార్యులే ముందుగా ప్రవేశ పెట్టారు. వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. యాజ్ఞ వల్కుని పరాశర సంహితను తెలుగులోకి అనువదించారు. చిన్నయ సూరి, సి.పి. బ్రౌన్ నుంచి బహుజనపల్లి సీతారామాచార్యుల వరకూ, అందరికీ మార్గ దర్శనం కలిగించిన మొదటి అకారాది నిఘంటువు ఆంధ్ర దీపిక నిఘంటు కర్త పండితరాయ మామిడి వెంక య్య (1764 – 1834). రెండు వందల పదిహేనేళ్ల క్రితం 1806లో ఆంధ్ర దీపిక కూర్పు జరిగిందంటే సామాన్యమైన విషయం ఏమీ కాదు. పంతొమ్మిదో శతాబ్దానికి ముందు తెలుగు నిఘంటువులన్నీ ప్రాచీన సంస్కృత నిఘంటువులు లాగే పద్య రూపం లోనే ఉండేవి. అకారాది క్రమంలో సామాన్యులకు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో, శబ్దార్థ కల్పతరువు పేరిట సంస్కృత పదాలకు సంస్కృ తంలో, తెలుగులో అర్థాలిచ్చిన నిఘంటువును వెంకయ్య సమకూర్చారు. భారతీయ భాషల్లో అకా రాది నిఘంటువుల్లో ఇదే మొదటిది. కావచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. మామిడి వెంకటార్యులు 1764 మార్చి16న బందరు పరాసుపేట లోని విజయలక్ష్మి, వెంకన్నలకు జన్మించారు. బందరులో దుకాణ దారునిగా ఉన్న వెంకటార్యులు ఒక పండితునిగా, తెలుగుభాషా ఉద్ధార కునిగా ప్రశంసలందు కున్నారు. బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ వారు తమ పాలనా సౌలభ్యానికి వెంకయ్య ఆంధ్రదీపిక నిఘంటువు ఉపకరిస్తుందని గుర్తించి, రాత ప్రతిని వేయి వరహాలకు కొనుక్కు న్నారు. చాలాకాలం రాత ప్రతి రూపం లోనే ఉండి పోయి, ముద్రణ 1965లో మచిలీ పట్నం లోని శ్రీవాసవీ గ్రంథ ప్రచురణ సమితి వారు శ్రీ శుద్ధ చైతన్య స్వామి వారి పరిష్కరణతో ఆంధ్రదీపికను వెంకయ్య పేరుతో 38,000 పదాలతో తొలిసారిగా ప్రచురించారు. మామిడి పాండిత్యాన్ని చూసిన విక్టోరియా రాణి బందరు వచ్చిన పుడు ఆయనకు టౌన్ హాలులో “పండిత రాయలు” బిరుదునిచ్చి సత్కరించారు. ఆ టౌను హాలును ఇప్పటికీ విక్టోరియా రాణి హాలుగా పిలుస్తారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవకు సి.పి బ్రౌన్ మెచ్చి సువర్ణ కంకణం తొడిగారు. బందరు సాహితీ వేత్తలు ఆయనకు “బాల అమర్” అని బిరుదు నిచ్చారు. అమరుడు ఎలా మొదట సంస్కృత నిఘంటువు వ్రాసాడో అలానే ఆయన కూడా 1965 లో కేంద్ర ప్రభుత్వం ఆయన రచనలను అచ్చు వేయడానికి నిధులు కేటా యించింది. ఆయన “ఆంధ్ర దీపిక” ను చూసిన అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దాని ప్రచురణకు నిధులు అందించారు. తెలుగు భాషకు మామిడి వెంకయ్య చేసిన సేవకు చేసిన సేవ మరువలేనిది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# మోడీ డంబాచారం

- ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం
- మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం



**న్యూఢిల్లీ:** వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వా లేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్చేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతున్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్క మాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత పదదేళ్ల కాలం గడిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక ఆర్థిక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్ట లేదు. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. మంచిరోజులు ముందు న్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వల్ల ప్రజలకు మంచిరోజులు పోయాయి. ప్రధాని మాటల్లో మాత్రమే వినిపించే 'అచ్ఛేదిన్' ప్రజలను దుర్భర పరిస్థితుల్లోకి నెట్టిందని గుర్తించడం లేదు. ప్రస్తుతం పరిస్తితులు మాత్రం దేశాన్ని కలవరపెడు తున్నాయి. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడంలేదు. ద్రవ్యోల్బణం అదుపు కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించి నరేంద్ర మోడీకి మరోమారు అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. కేంద్ర సర్కారు ఉరుము లేని పిడుగులా పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించిన కారణంగా.. ఆ తర్వాత పరిణామాలు దేశ ప్రజలతో పాటు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద నోట్లరద్దు వల్ల ప్రజల ప్రాణాలు పోవడం, కంపెనీలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతినడం తప్ప ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. ఇంట్లో ఉండే మహిళలు అత్యవసర సమయంలో ఖర్చు పెట్టుకొనేందుకు చేసే పొదుపు కూడా ఆవిరయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. నిజానికి ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలు, చర్యలు దేశ ప్రగతికి, మెరుగైన జీవితానికి ఉపయోగపడాలి. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడాలి. కానీ మోడీ తీసుకుంటున్న ఏ నిర్ణయం కూడా ప్రజల జీవితాలను మెరుగు పరిచేలా లేదు. ప్రజల నడ్డివిరిచే నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే ప్రజల నిర్ణయాలకు పాలకులు బలికాక తప్పదు. ఈ విషయాలను గమనించి అధికార, విపక్ష పార్టీలు చర్చకు పెట్టాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు.

## అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. “మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి” అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. “ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది”. తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. “ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు” అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. “మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు” అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. “మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి” అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. “ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది.” ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు.

1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం.

“ పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. “మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు.”

“మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15–20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృథా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి.” అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. “నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు” అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. “ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు”. ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# తమది ప్రజాప్రభుత్వం... గడీల పాలన కాదు

**ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం - సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం - సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.. దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనల వనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండెమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. తమపార్టీతో కలిసి నడిచేందుకు సిద్దమవుతు న్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. మున్ముందు ప్రజాసంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడతామని పొంగులేటి చెప్పారు. తమది ప్రజాప్రభుత్వమని, గడీల ప్రభుత్వం కాదన్నారు.

# శేరిలింగంపల్లిలో ఆగని ఆక్రమణలు






- చెరువు శిఖం, బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు
- పట్టించుకునే నాథుడే కరువు
- శాఖల మధ్య సమన్వయ లోపం
- నాలాలు, పార్కు స్థలాల్లో నిర్మాణాలు
- అంతా అధికారుల కనుసన్నల్లోనే

**శేరిలింగంపల్లి-నినాదం న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. అక్రమమని తెలిసినా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆక్రమణ దారులు అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తున్నారు. వారిపై జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు నిర్మాణ దారుల మధ్య సమన్వయం కుదరడంతోనే నిర్మాణాలు పెరుగుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. మియాపూర్,బికె ఎంక్లేవ్,రెడ్డి కాలనీ,గంగారాం,దీప్తి శ్రీనగర్, చందానగర్ లాంటి ప్రాంతాల్లో నాలాలు, పార్కులను సైతం ఆక్రమించి బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోకుంటే నాలాలు, ప్రభుత్వ స్థలాలు మాయం అవుతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొన్నాళ్లుగా శేరిలింగంపల్లి నియో జకవర్గంలో అక్రమ నిర్మాణాలు జోరందుకు న్నాయి.అధికారుల కనుసన్నలలో అడ్డూ అదుపు లేకుండా బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికే సగం నిర్మాణాలు కూడా పూర్తి అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్టవే సేందుకు కసరత్తు చేస్తోంది. మరో వైపు రోజు అధికారులను బస్తీల్లో పర్యటించి అక్ర మాలకు పాల్పడిన అధికారుల విషయంలో స్పష్టత ఇవ్వమని ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గ జీ హెచ్ఎంసీ సర్కిల్ 21లో పుట్టగొడుగుల్లా బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం గమనార్హం.ఎలాంటి నిబంధనలు పాటించకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న వారిపై జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు భవన నిర్మాణదారుల మధ్య సమన్వయం కలిసిరావడంతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే గుస గుసలు వినిపిస్తున్నాయి. 100 గజాల్లో 5 అంతస్తులు.. ముంబయి జాతీయ రహదారికి అనుకోని మదినగుడలోని మై హోమ్ అపార్ట్ మెంట్ పక్కనే నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తీసి దానిపై ఐదు అంతస్తుల భారీ భవన నిర్మాణం జరుగుతున్న తీరు



చూస్తే అధికారుల అవినీతికి అద్దం పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**హెచ్ఎండీఏ స్థలాలను వదలని అక్రమార్కులు**

దీప్తి శ్రీనగర్ 101సర్వే నెంబర్లో హెచ్ఎండిఏ భూములలో అక్రమార్కులు బాగా వేస్తున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేసిన అదిగో చూస్తాం ఇదిగో చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని తీవ్ర ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. రక్షించవలసిన వారే భక్షిస్తున్న చందంగా తయారయింది 101 సర్వేనెంబర్ లోని హెచ్ఎండిఏ స్థలాల పరిస్థితి. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన హెచ్ఎండిఏ స్థలాల సంరక్షణకు సంబంధించిన శాఖ అధికారులే చర్యలు తీసుకుంటారని అది తమకు సంబంధించిన అంశం కాదన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములు కాకుండా హెచ్ఎండిఏ భూములను పరిరక్షించాల్సిన కనీస బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని స్థానికులు అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**గంగారం పెద్ద చెరువు బఫర్లో..**

గంగారం పెద్ద చెరువు బఫర్ లో ఓ బిల్డర్ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు గతంలో పనులను అపారు.కానీ తాజాగా తిరిగి పనులను ప్రారంభించిన సదురు బిల్డర్ దాదాపు నిర్మాణం పూర్తి దశకు చేరుకున్న సంబంధిత శాఖల అధికారులు అటువైపు తిరిగి చూడలేదు.ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. చదువు నిర్మాణ విషయమై ఇరిగేషన్ శాఖ అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకుంటామంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరిగేషన్ శాఖ డి ఈ నళిని ని గంగారం పెద్ద చెరువు బఫెలో జరుగుతున్న అక్రమ నిర్మాణం వాస్తవమేనని బఫర్ జోన్ లో జరుగుతున్న నిర్మాణం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అయితే చదువు నిర్మాణాన్ని కూల్చివేసే అధికారం తమకు లేదని పట్టణ ప్రణాళిక విభాగానికి ఈ విషయం వారి దృష్టికి తీసుకెళ్లామని వారే అనుమతులు ఇచ్చి ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.కూల్చివేతలకు జుడిషియల్ గా తమకు అధికారం లేదని తమ నిస్సహాయత వ్యక్తం చేశారు. బఫెర్జంలో జరుగుతున్న నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ ఏసీపీకి,అలాగే జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులపై నేపంవేసి చేతులు దులుపుకుంటున్నారు.ఎది ఏమైనా అధికారుల అలసత్వం శాఖల మధ్య సమన్వయం లోపించడంతో అక్రమార్కులకు వరంగా మారింది.వరుసగా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్న, నాలాలు, పార్కులను ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మిస్తున్న,దీనికి ప్రజా ప్రతినిధులు కూడా వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.అధికారుల అండదండలు ప్రజా ప్రతినిధుల చలువతోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పార్కులు కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు..**

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ నుంచి ధర్మపురి క్షేత్రం వెళ్లే రహదారిలో రేగులకుంట చెరువు పక్కన ఉన్న పార్కును కబ్జా చేసి ఏకంగా భావిలాంతస్తుల నిర్మాణం సాగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాలనీవాసుల సౌలభ్యం కోసం వది లిపెట్టిన గ్రీన్ బెల్టును సైతం కబ్జా చేసి నకిలీ డాక్యుమెంట్లను క్రియేట్ చేసి జీహెచ్ఎంసీ అధికారుల అనుమతితో ప్రజా ప్రతినిధుల ఒత్తిడితో కాలనీలోని గ్రీన్ బెల్టును మింగేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైందని స్థానికులు అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని,అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## పరమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్ )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ రావి నారాయణ రెడ్డి నగర్ వైస్ ప్రెసిడెంట్ కే పరమేష్ జన్మదిన వేడుకల సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ నేతలతో కలిసి శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం వద్ద శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగేష్, మురళీకృష్ణ, భాస్కర్, మధు, చిన్న, చిన్న మురళి, మహేందర్ రెడ్డి, రాజు తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనీ పరమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలి

- డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన గొల్లజాన్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్)** వేసవికాలం ప్రారంభమై తీవ్రత పెరిగినందున బాటసారులు, వాహనదారుల దప్పిక తీర్చు టకు కావలసిన చలివేంద్రాలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయించిన చర్యలు తీసుకో వాలని గదుల రామారావు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవేసవి ప్రారంభం కాకముందే అగ్నిగుండంలా మండుతున్న ఎండల కార ణంగా ఒకవైపు విద్యార్థులు, మరొకవైపు ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచు కొని బస్టాండ్లలో కూడళ్ళలో జనం ఎక్కువగా తిరిగేచోట మంచి నీటి చలివేంద్రాలను జిహెచ్ఎంసి తరుపున ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో వివరించినట్లు జాన్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## సైనికుల్లా పనిచేద్దాం.. మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగరేద్దాం..




- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించుటకు పార్టీ శ్రేణులు అందరూ సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు.మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డి శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన గెలుపుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద రాగిడి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలలో మీరు అందుకోబోయే గెలుపులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని అందిస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో కాంగ్రెస్ ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి కి చేసింది ఏమీలేదన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ప్రధాని మోడీ రోడ్‌షో విజయవంతం




**మల్కాజిగిరి, మార్చి 15(నినాదం న్యూస్):** వేలాది మంది రోడ్ షోలో పాల్గొన్న ప్రజానీకం,, ప్రధాని వెంట పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మీర్జాలగూడ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు 1.3 కిలోమీటర్లు వరకు ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్ షో విజయవంతమైనది. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ రోడ్ షోలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు, వేలాది మంది ప్రజానీకానికి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఏప్రిల్ 15న కౌసల్య కాలనీలో నిర్వహించు మహా కుంభాభిషేక మహోత్సవ పత్రిక ఆవిష్కరించిన మేయర్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఆలయంలో నిర్వహించు మహా కుంభాభిషేక మహోత్సవ పత్రికను ఆవిష్కరించాలని ఆలయ కమిటీ చైర్మన్ డివిజన్ కార్పొరేటర్ స్థానికులు కలిసి మేయర్ కులను ఇలా గోపాల్ రెడ్డిని కోరారు. శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని 17వ డివిజన్ కార్పొరేటర్,ఆలయ కమిటీ చైర్మన్ ఆగం రాజు ముదిరాజ్, స్థానిక డివిజన్ అనుబంధ కమిటీల సభ్యులు,నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చే నెల 15న కౌసల్య కాలనీ శ్రీ వెంకట శివ రామాలయం లో వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారామాంజనేయ,శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర శ్రీ శివపంచాయతన శ్రీ లలితా పరమేశ్వరి నవగ్రహ ప్రతిష్టా,మహా కుంభాబిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,అనుబంధ కమిటీల సభ్యులు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో16 కార్పొరేషన్లు ఏర్పాటు హర్షణీయం

- షామీర్పేట్ ప్రకాష్ రావు



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కల సంఘాలకు సంబంధించిన 16 ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాట చేయడం చరిత్రాత్మక నిర్ణయమని షామీర్పేట్ ప్రకాష్ రావు తెలిపారు. ఇందిరాగాంధి స్ఫూర్తితో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అందుకు 16 ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం నిదర్శనం అన్నారు. మంత్రిమండలి లో 16 కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రామ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షామీర్పేట్ ప్రకాష్ రావుతోపాటు మల్లంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరారపు కృష్ణ, గాండ్ల శ్రీనివాస్, వంశీకృష్ణ రెడ్డి, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, రాము, కమ్మరి రాకేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొనీ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ 16 కార్పొరేషన్లు ఏర్పడడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మంత్రిమండలిలోని సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## వేసవిలో నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్):** వేసవికాలంలో ప్రజలకు నీటి ఎద్దులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపురం ఎమ్మెల్యే కేపీ వివేకానంద జలమండలి అధికారులకు సూచించారు. శుక్రవారం షాపూర్ నగర్ లోని జలమండలి కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో "వేసవికాలం నీటి సరఫరా పై" సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు వేసవిలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, జలమండలి డీజీఎం అప్పలనాయుడు, జలమండలి సిబ్బంది రోహిణి, అనూష, రమ్య భారతి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నగర్ దుర్గామాత ఆలయ పునర్నిర్మాణానికి సహకరించండి

- కేఎం ప్రతాప్, కెపి విశాల్ కోరిన ఆలయ కమిటీ



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ లో శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి సహక రించాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీ దుర్గా మాత ఆలయ పునర్ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు,గతంలో వినాయక్ నగర్ ని అభివృద్ధి పరిచా మన్నారు.వినాయక్ నగర్ ఆలయ కమిటీ వారికి,సంక్షేమ సంఘం వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ ఆలయ కమిటీ సభ్యులు నర్సింగరావు,నదీమ్రాయి, యాదగిరి,వెంకటయ్య, చంద్రయ్య, సుధాకర్, నందు సింగ్, మురళి, పాండు, నాగరాజు, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కవితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గుండాల కృష్ణ



**ఖమ్మం మార్చి 13, (నినాదం న్యూస్ ):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ కుమార్తె,ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఆమె నివాసంలో గుండాల కృష్ణ దంపతులు బుదవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కవిత ఇటీవల వివాహం జరిగిన కృష్ణ కుమార్తె గుండాల ధాత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ఖమ్మం మార్చి 13, (నినాదం న్యూస్):** మున్నూరుకాపు జిల్లా యువజన నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్రావు గారి ఫోటోలకు పాలాభిషేకం చేసి మున్నూరు కాపులు కృతజ్ఞతలు తెలియచేసారు. మున్నూరుకాపులతో పాటు మిగిలిన బీసీ సోదరులందరికీ వారి వారి కార్పొరేషన్ ల ఏర్పాటు పై కాపు నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగిశెట్టి శ్రీను , ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహ రావు,కార్పొరేటర్ రాపర్తి శరత్ ,మదూరి సైదారావు, సముద్రాల శ్రీను,రామకృష్ణ ,రమణ,విప్లవ్ కుమార్ , శ్రీను,సత్యాల నాగేశ్వర్రావు,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం వసతిగృహానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**మణుగూరు, మార్చి 15( నినాదం న్యూస్) :** మణుగూరు మండల పరిధిలో రామంజరం గ్రామపంచాయతీ పరిధి కొండయ్య గూడెం గ్రామం గోదావరి పరివాహక ప్రాంతంలో నెలకొని ఉన్న శివాలయం వసతి గృహం నిర్మాణానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పై వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ శివాలయం మందిరంలో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున 50 లక్షలు రూపాయలు మంజూరు చేయించి వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు వసతి గృహాలు ఏర్పాటుతో ఇక్కడికి వచ్చే భక్తులు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు మంచినీరు కరెంటు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సౌకియాలను భక్తులు సద్వినియోగం చేసుకొని శివుడు మందిరం తరించిపోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ నాయకులు అయోధ్య కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం రోడ్‌షోకు తరలిన నాయకులు




**మల్కాజిగిరి, మార్చి 15(నినాదం న్యూస్):** మల్కాజిగిరిలో నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రోడ్‌షోకు మల్కాజిగిరి పార్లిమెంట్‌కు వచ్చిన సందర్భంగా వేలాది మంది తో ఈటల రాజేందర్‌కు మద్దతుగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ వేలాది మంది ప్రజలతో ర్యాలీగా వెళ్లారు.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ఆళ్లపల్లి, మార్చి 15 నినాదం న్యూస్:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలను ఎదగాలని డిఎస్పి చంద్రబాను, సిఐ సురేష్ అన్నారు. మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాల పది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు, వాలీబాల్ కిట్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదివి పరీక్షలు రాయాలని కోరారు. యువత సామాజిక కార్యక్రమాలలో ముందుండాలన్నారు విద్యార్థి దశనుండి సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు విద్యార్థులు చదువుతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుట కొరకు క్రీడలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీస్, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీస్ సిబ్బంది ఉపేందర్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**ఖమ్మం, మార్చి 12,(నినాదం న్యూస్) :** మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు, అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒకవైపు మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూనే మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని, ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దని, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశాకే ఓటు అడగాలని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వేసవి తీవ్రతతో నీళ్ళు లేక పంటలు ఎండి పోతున్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నంద్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, వశపొంగు వీరన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, బింగి రమేష్, మల్లెల సన్మతరావు, రాజు, తుషాకుల లింగయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండల్, పొన్నెకంటి సంగయ్య, సుమతి, బి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, మామిళ్ళ సంజీవరెడ్డితో పాటుగా మరో 150 మంది ఈ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం ఆర్యవైశ్య సంఘం

**ఖమ్మం, మార్చి 13, (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కి ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ను మేనిఫెస్టోలో పెట్టి ముఖ్యమంత్రిగా వారు ఇచ్చిన హామీని యెన్నికల హామీ మేర కాంగ్రెస్ ప్రభుత్వం యేర్పాటు జరిగిన 100 రోజుల లోపునే మాట నిలబెట్టుకొని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్రం యావత్తు ఆర్యవైశ్యులందరూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతా పూర్వ కంగా ధన్యవాదాలు తెలిపి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు . ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపి అనంతరం వారి చిత్రపటానికి ఖమ్మం నగర ఆర్యవైశ్య కార్యవర్గం, పాలకవర్గం మరియు గౌరవ సలహాదారులు, ఇతర ప్రముఖులు పాలాభిషేకం చేశారు . అలాగే రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కార్యవర్గం గుమ్మడవెల్లి శ్రీనివాస్ , దేవకి శ్రీనివాస్ , మాసెట్టి వరప్రసాద్ , బూర్లె పుల్లారావు , నకరికంటి సతీష్ , గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు , కలవకుంట్ల గోపాల్ రావు , యర్రం బాలగంగాధర్ తిలక్ , తూములూరిలక్ష్మీనరసింహారావు , మాడిశెట్టి మదన్మోహన్ , గెల్లా కృష్ణవేణి , అవోపా కృష్ణమూర్తి , ఎడమకంటి రామారావు , ఎర్రం రామకృష్ణ , కొదుమూరు మోహన్ రావు , తేలు కుంట్ల ధనుంజయరావు , గెల్లా రవి , మిట్టపల్లి రవి , కొదుమూరు నాగేశ్వరరావు , కనకిచర్ల రాజారావు , కొదుమూరి భద్రయ్య తదితరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు



**ఆళ్లపల్లి, మార్చి 15 నినాదం న్యూస్**
ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయిన ఘటన ఆళ్ళపల్లి మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్కోడు గ్రామానికి చెందిన కీసరి నరేందర్, కీసరి సాయిరాం ఓ బైక్ పై మర్కోడు వైపు వెళుతుండగా.. నడిమిగూడెం గ్రామానికి చెందిన పాయం శేషు, మద్దెల సాయి, మద్దెల అజయ్ ఓ బైక్ పై గురువారం రాత్రి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో మండల పరిధిలోని బండారుగూడెం సమీపంలో ఇరు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ఢీకొనడంతో నరేందర్, సాయిరాం, శేషులకు కుడి కాళ్ళకు తీవ్రంగా గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బాటసారులు క్షతగాత్రులను ఆళ్ళపల్లి పీహెచ్ సికి ప్రైవేట్ వాహనాల ద్వారా తీసుకుని వచ్చి వైద్య సిబ్బందితో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం స్థానికంగా ఉండే 108 వాహనం సుమారు గత వారం రోజులుగా అందుబాటులో లేకపోవడంతో గుండాల మండలం 108 వాహనంలో ఇద్దరిని, మరో చోట నుండి వచ్చిన 108 వాహనంలో మూడో క్షతగాత్రుడిని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి ఆలస్యంగానైనా వచ్చి తీసుకెళ్లారు. ఇద్దరికి మోకాళ్ళ భాగంలో, మరొకరికి పాదంలో తీవ్రంగా గాయాలయ్యాయని స్థానిక వైద్య సిబ్బంది సూచనప్రాయంగా వెల్లడించారు. ఇదిలా ఉంటే మండల పరిధిలోని రాయిపాడు గ్రామ సమీపంలో గురువారం రాత్రి గొత్తికోయ వ్యక్తి ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. అతడిని సైతం ఓ ప్రైవేట్ వాహనంలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి సమీప బంధువులు తీసుకెళ్లారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

● సిపిఎం పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం. కృపాసాగర్‌జి



**మల్కాజిగిరి, మార్చి 15(నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల్నీ పురస్కరించుకుని ప్రధాని మోడి మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థికి మద్దతు గా ఈ రోజు రోడ్ షో నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మోడి ప్రజాస్వామ్య పద్దతి లో పరిపాలన సాగించే వాడయితే, ప్రజల్లోకి రావడానికి భయమెందుకు. పొద్దున్నే ఆరు గంటలకే సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కృపాసాగర్ గారిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం గృహ నిర్బంధం చేసారు. ఈ అక్రమ అరెస్టులను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం. మోడి అధికారం లో కి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. కేవలం బడా వ్యాపార వేత్త లకు, పెట్టుబడిదారులకుమాత్రమే మేలు చేసాడు .పేదల ఖాతాలో 15 లక్షల రూపాయలు వేయలేదు, ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇస్తామని మోసం చేసారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలం చెందారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారు. అవినీతి రహిత పాలన సాగిస్తామని చెప్పాడు మొత్తం అవినీతి నల్ల డబ్బులు రాజ్య మేలు తున్నాయి. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారు, రైతులు నిరసిస్తే ఫైరింగులు నిర్బంధకాండ కొనసాగిస్తున్నది కేంద్ర ప్రభుత్వం. కార్మిక హక్కులను కాల రాస్తున్నారు.చట్టాలు రద్దుచేసారు. కొత్త యూనివర్సిటీ లు రాలేదు, కొత్త పరిశ్రమలను తీసుకు రాలేదు. 80 కోట్ల పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పగా చెప్పుతున్నాడు మోడి. పదేండ్లపాలన లో పేదరికం ఏమాత్రం తగ్గలేదు. మతోన్మాదం పెరిగింది, ప్రజల మధ్య చిచ్చు పెరిగింది. మహిళల కు రక్షణ లేదు,హత్యలు, అత్యాచారాలు గణనీయంగా పెరిగినాయి.ప్రశ్నించే మేధావుల మీద హత్యలు దాడులు పెరిగాయి. ప్రతి పక్ష ప్రభుత్వాల కూల్చివేతకు కుట్రలు చేస్తున్నారు. బడ్జెట్ లో రాష్టాలకు సహకారం లేదు. ఇంకా అనేక చెడు సాంప్రదాయాల సంస్కృతి ని పెంచుతున్నది..రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారు. ఇలా పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడి ఏ ముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వస్తున్నాడు. బీజేపీ కి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు. ఇన్ని అనర్థాలకు, అన్యాయాలకు పాల్పడుతున్న మోడి సర్కారు ను చిత్తుగా ఓడించాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది సీపీఎం పార్టీ. అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవు అని హెచ్చరిక చేస్తున్నాము. ప్రజాస్వామ్య వాదులు ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని డిమాండ్ చేశారు.



బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నికలిశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి రాగిడి లక్ష్మారెడ్డికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, పాల్గొన్నారు.

*– మల్కాజిగిరి, మార్చి 15(నినాదం న్యూస్)*

## చలివేంద్రం ప్రారంభం




**అల్వాల్, మార్చి 15(నినాదం న్యూస్):** సర్వప్రాణి సమాజ్ వారి చే చలివేంద్రము ప్రారంభించారు. బాలికల ఉన్నత పాఠశాల వద్ద పది సంవత్సరము నుండి చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జయశ్రీ శ్రీనివాసులు తెలిపారు, వేసవికాలంలో ప్రయాణికులకు ఎంతో సౌలభ్యం ఉంటుందని వారు తెలిపారు, ప్రజలు ఈ సౌకర్యము ఉపయోగించాలని కోరారు.

## పదవీ విరమణ

**అల్వాల్, మార్చి 15 ( నినాదం న్యూస్):** బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు అపర్ణ దేవి పదవి విరమణ అపర్ణ దేవి అనివార్య కారణంగా పదవి విరమణ కావించారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు గా సేవలందించారు,




ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, తోటి ఉపాధ్యాయులు బాలికలు ఆమెను ఘనంగా సత్కరించారు.

## నిజాయితీని చాటుకున్న విద్యార్థి



**ధర్మారం మార్చి 15 (నినాదం న్యూస్)** ధర్మారం మోడల్ స్కూల్ లో చదువుతున్న దొంగలి శివకుమార్ అనే విద్యార్థి నిన్న మధ్యాహ్నం దండపల్లి మండలం పెద్దయ్య గుడి వద్ద సెల్ ఫోన్ దొరకగా ఈరోజు ధర్మారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణకు అందించాడు దానిని వెంటనే పోలీసులు తీసుకొని ఫోన్ యజమాని అయిన దయ్యాల లింగయ్య గ్రామం మోతే అను అతనికి అందించారు. నిజాయితీని చాటుకున్న విద్యార్థి శివకుమార్ ను ఎస్ఐ సత్యనారాయణ మరియు పలువురు ప్రశంసిస్తున్నారు.

## అల్వాల్ స్వచ్ఛత వైపు ఒక్క అడుగు

**అల్వాల్, మార్చి15 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్లో స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని డిసి శ్రీనివాసరెడ్డి అన్నారు.




శుక్రవారంఅల్వాల్ పారిశుద్ధ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛత వైపు ఒక అడుగు కార్యక్రమం నిర్వహించారు. మన ఆరోగ్యం మన చేతులలో ఉందని స్వచ్ఛత పాటించాలని ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మంజుల అన్నారు. ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని స్వచ్ఛత పాటించాలని ఖాళీ స్థలంలో చెత్త వేయరాదని ఒకవేళ వేసినచో 500 రూపాయలు జరిమాన విధిస్తామన్నారు. స్వచ్ఛత అల్వాల్ కు అందరూ సహకరించాలని ఐ జి స్టార్ట్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జవాన్లు చిత్తారి, రాజు, ఎస్ ఎఫ్ ఏ లు వెంకటేష్, పురుషోత్తం, విష్ణు ,భాస్కర్ ,గణేష్, సతీష్, బాలు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# వచ్చే వానకాలం నాటికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు అందుబాటులోకి...

- మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ బ్యూరో, మార్చి 15 (నినాదం న్యూస్)**
వచ్చే వానకాలం నాటికి బ్రాహ్మణ వెల్మంల ప్రాజెక్టు కింద అన్ని కాలువలకు నీరు తీసుకువస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నకిరేకల్ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వెల్లెముల గ్రామంలో సుమారు 67 కోట్ల రూపాయల విలువచేసే ఆర్ అండ్ బి రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక చంద్రమ్మ అనే పేద మహిళలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో పేదలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని నూతనంగా ఏర్పాటైన రాష్ట్రప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, సబ్సిడీ ఎల్పిజి కనెక్షన్, సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలతో ఇందిర ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని, మహాలక్ష్మి పథకం కింద పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఇటీవల భద్రాచలంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రకటించిన వెంటనే తన సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేములలో చంద్రమ్మ అనే మహిళకు ఇందిరమ్మ



ఇంటికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించామని తెలిపారు. బ్రాహ్మణ వెళ్ళంలలో ప్రత్యేకించి తన క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల అవసరాలన్నీ, వారి సమస్యలన్నీ తీరుస్తామని చెప్పారు . గ్రామంలో ఇండ్లు లేని 200 మంది నిరుపేదలకు 3 ఎకరాలలో ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ,గ్రామంలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మిస్తామని, 2 నెలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కట్టిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ప్రతీక్ రెడ్డి పేరుతో లైబ్రరీని ఏర్పాటు చేస్తామని, గ్రామంలోని ప్రతి మహిళా సంఘానికి కోటి రూపాయలు ఇస్తామని ,రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో లక్ష కోట్లతో మహిళా సంఘాల ను కోటీశ్వరులుగా చేయాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. బ్రాహ్మణ వెళ్ళంల గ్రామంలో స్వయం సహాయక మహిళ సంఘ భవనాన్ని కట్టిస్తామని, ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసి సోలార్ గ్రామంగా తీర్చిదిద్దుతామని, అంతేకాక కెనరా బ్యాంకు శాఖను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతకుముందు మంత్రి నల్గొండ- మునుగోడు రోడ్డు వాటి ఇష్టం చేసే 30 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నార్కెట్పల్లి- మునుగోడు బ్రాహ్మణ వెల్లేముల పోర్షన్ సంబంధించి 12 కోట్ల రూపాయలతో రహదారి వెడల్పు పటిష్టం చేసే పనులకు, అలాగే నల్గొండ- మునుగోడు చిట్యాల వయా నేరడ రోడ్డు వెడల్పు, పటిస్టం చేసే 25 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభలు వేముల వీరేశం,చిట్యాల మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు మాట్లాడారు. రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్డిఓ రవి స్థానిక మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
దాతల సహకారం అభినందనీయమని ఎస్ఓ మాధవి అన్నారు. శుక్రవారం నూతనకల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సాంఘిక ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మారేపల్లి హారిక తన బంధువుల, స్నేహితుల సహకారంతో లక్ష రూపాయల విలువగల వస్తువులను నగదును సేకరించి పాఠశాల కు అవసరమైన సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా డిజిటల్ విద్యను అందించుటకు గాను కలర్ టీవీ, కుర్చీలు, ఎమర్జెన్సీ లైట్లు ,బహుకరించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సత్యనారాయణ, జాన్స్ బాబు, శైలేందర్, నరేష్ ,వెంకన్న ,శంకర్, శ్రీను ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధ్యానంపై ఆవశ్యకత



**కోదాడ, మార్చి 15 (నినాదం న్యూస్)**
విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా పరీక్షల సజావుగా రాసేందుకు, కోదాడ పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలురు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు. మండల విద్యాధికారి , ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధ్యాన గురువు వీరబోయిన బాలకృష్ణ ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఈనెల18న జరగబోయే పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారి భయాందోళనలను పోగొట్టడానికి మెడిటేషన్ క్లాసులను విద్యార్థులకు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు .ఆయన మాట్లాడుతూ ధ్యానం జీవితంలో భాగం కావాలని, దానివల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రతతో పాటు ఉత్సాహం ,సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని తెలియజేశారు. వారితోపాటు ఉపాధ్యాయులు పాండురంగ చారి, సత్యనారాయణ, రాజారావు జానకిరామయ్య, పూర్ణచంద్రరావు, నరసింహారావు, భిక్షం, వేణు, సరిత, పద్మ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్నూరు కాపు కులస్తులు కాంగ్రెస్ పార్టీకి విధేయులు
- మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం
- కాపు కులస్తులలో రాజకీయ చైతన్యం రావాలి
- జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు పార సీతయ్య

**కోదాడ టౌన్, మార్చి 15 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారంలోకి రాగానే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన వాగ్దానం ప్రకారం నేడు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మున్నూరు కాపు కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కోదాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య మాట్లాడుతూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కులస్తులు కాంగ్రెస్ పార్టీ విధేయులుగా ఉంటూ, అధికారంలో రావడానికి మున్నూరు కాపు కలుస్తుల కృషిని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. గతంలో ఎన్నో పార్టీలు, ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంక్ కోసమే



ఉపయోగించారు తప్ప ఏనాడు కాపు కులస్తుల అభివృద్ధికి తోడ్పాటు అందించలేదు, మున్నూరు కాపు కార్పొరేషన్ సాధనకై ఎన్నో ఉద్యమాలు చేసిన పట్టించుకోనే నాధుడే లేడని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తక్కువ సమయంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సన్నీరుమురళి,ఎలగందుల నరసయ్య,చింతలపాటి శేఖర్, వెంకట్రావు, కంబాలప్రసాద్, పొనుగోటిసైదులు, భీమిశెట్టి వెంకన్న, వేనేపల్లి వీరబాబు,కందికొండ వీరబాబు, కాసర్ల శ్రీను, చౌడంహనుమంతరావు, నామా నరసింహారావు, కోటేశ్వరరావు, బుచ్చిబాబు, నవీన్, కొండల్, ఆవుల. గోపి, ఆవుల శ్రీను, నరేష్, పవన్, శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలు ధ్వంసం చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కోరారు. హనుమకొండ లోని కమిషనరేట్ కార్యాలయం వద్ద సీపీని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పార్టీ నాయకుల శిలాఫలకాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుల అధికార నివాసం (క్యాంప్ ఆఫీస్ ) వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవం నాటి శిలాఫలకాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశారని, అంతేకాకుండా ఇటీవల వద్దేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలియజేశారు. బిఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఎల్లావుల లలితా యాదవ్, కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్ రావు, విజయ లక్ష్మీ సురేందర్, రాజు లోహిత, నాయకులు కుమార్ యాదవ్, పరుశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం పుణ్యకార్యం



**కోదాడ టౌన్, మార్చి 15 (నినాదం న్యూస్)**
వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం పుణ్యకార్యం అని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ముందు నాగు బండి రామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు ట్రస్టు గౌరవ అధ్యక్షులు నాగుబండి రంగా, స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం వేలాదిమంది ప్రజలు వస్తుంటారని మండువేసవిలో వారి దప్పిక తీర్చడానికి చల్లటి మంచినీరు ఏర్పాటు చేయాలనే ఆలోచన వారికి రావడం అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు , కోశాధికారి ఇరుకుళ్లచెన్నకేశవరావు, వైస్ ప్రెసిడెంట్ వోరుగంటికిట్టు, జాయింట్ సెక్రటరీ యాద.సుధాకర్,సాంబశివరావు, రాయపూడి వెంకటనారాయణ, సాయి, పైడిమర్రి. రామారావు, పందిరి. సత్యనారాయణ, వెంపటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స

- ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమన్యం

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 15 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లాకు చెందిన అంజి రెడ్డి పాయిజన్ తీసుకున్న తర్వాత కాంప్లెక్స్ ట్రాచల్ స్టెనోసిస్ సెకండరీ నిర్వహణ కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్లోని డాక్టర్ విశ్వేశ్వరన్ దగ్గర సంప్రదించారు. అతనికి చాలా కాలం నుంచి అనేక ఆసుపత్రులలో చికిత్స అందించినా ప్రయోజనం లేకుండా పోయిందని, డాక్టర్ విశ్వేశ్వరన్ సంరక్షణలో అంజి రెడ్డి కి కఠినమైన బ్రోంకోస్కోపీతో పాటు, బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరచడం జరిగినదని, యశోద ఆసుపత్రికి వచ్చిన తరువాత ట్రాకియోస్టోమీ నుండి పూర్తిగా తొలగించబడ్డాడు. తర్వాత తన రోజువారీ కార్యకలాపాలన్నీ చేస్తుకోగలుగుతున్నారు. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ విభాగం అధునాతన విధానాలతో కూడిన అధునాతన ప్రక్రియలను చేస్తున్నామని డాక్టర్ వివరించారు. ది స్టేట్ ఆఫ్ ఆర్ట్ బ్రోంకోస్కోపీ, థొరోకోస్కోపీ ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, ఎయిర్వే స్టెంటింగ్ లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. అదనంగా యశోద



ఆసుపత్రిలో సోమాజిగూడ అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్లు, ఊపిరితిత్తుల మార్పిడి సేవలకు నిర్వహణను అందిస్తుంది. డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం యశోద ఆసుపత్రి సోమాజిగూడ నుండి న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక సఫ్దర్జంగ్ ఆసుపత్రి నుండి డి ఎం పల్మోనాలజీ క్రిటికల్ కేర్ విభాగంలో బంగారు పతకాన్ని పొందారు. ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మనరీ ప్రక్రియల కోసం మలేషియాలో శిక్షణ పొందారు. అనేక జాతీయ, అంతర్జాతీయ పల్మో సమావేశాలలో తరచుగా ఆహ్వానించబడే అధ్యాపకుడిగా పేరుగాంచినారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 15 (నినాదం న్యూస్)**
ఆస్తిపన్ను వసూలును వేగవంతం చేయాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆస్తిపన్ను, నల్లా పన్ను వసూలు విషయంలో పెద్ద బకాయిదారులకు రెడ్ నోటీస్ ఇచ్చిన బకాయిదారుల నుండి బకాయిలు రాకుంటే జప్తు కార్యక్రమం చేపట్టాల్సి ఉందన్నారు. రూ.5లక్షల రూపాయలు బకాయిలున్న వారి ఆస్తి జప్తుకు సమాయాత్తం కావాలని కోరారు. రెడ్ నోటీసు ఇవ్వాలని, ఇవ్వకుంటే వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, గత బకాయిలు కలిపి సుమారు 25 కోట్ల



రూపాయలు ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు 33శాతం మాత్రమే వసూలు సంతృప్తికరం గా లేదని ఆయన అన్నారు. ఒక థియేటర్, ఒక కళాశాల యాజమాన్యంకు మరోసారి గుర్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రెవిన్యూ ఆఫీసర్ డి. కళ్యాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్, సిబ్బంది ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 29 వ డివిజన్ రామన్నపేటలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేసిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. డివిజన్లో 30 లక్షల నిధులతో వాసవి కాలనిలో డ్రైన్స్, కల్వర్ట్స్, కొండబత్తుల యుగేందర్ రెడ్డి ఇంటి వద్ద సిసి రోడ్డు నిర్మాణం, దళిత కాలనీ, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులు 12 మందికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి లబ్దిదారులకు అందచేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలో ఈ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డివిజన్ లో పలు కాలనీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అతి త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేబడతామని డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చి తిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొ రేటర్ బుద్ధ జగన్, సయ్యద్ రఫీ,జి మహేష్, మాజీ కార్పొరేటర్ తోట నవీన్, సయ్యద్ అజగర్, సయ్యద్ హలీం, సంద్ర అశోక్, నలిగంటి వినయ్, కె నగేష్,ఎన్ శ్రీనివాస్, రావుల అరుణ్,ఎస్ డి సలీం, కె పద్మా, మున్సిపల్ డీ ఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ వినియోగదారుడు తన హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్క వినియోగదారుడు బాధ్యతగా తన హక్కును వినియోగించుకున సేవలను పొందాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సూచించారు. శుక్రవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశం పైన, వినియోగదారుల పరిరక్షణ చట్టం వివరాలు, సేవలు, ఫిర్యాదులు, భాధ్యతలకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. భాధ్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలని అన్నారు. 2020 సంవత్సరంలో జిల్లాలోని కలెక్టరేట్లో వినియోగదారుల సమాచార కేంద్రం (పిసిఐసి) ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశాన్ని పొందుపరచడం జరిగిందని, వినియోగదారుల



రక్షణ చట్టం 2019, వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు మరియు జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశములు విపులంగా వివరించడం జరిగింది. వినియోగదారుల చైతన్యము కొరకు సురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారం ఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈచట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ యొక్క చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని, ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, హార్టికల్చర్ అధికారి మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, డిసిఐసి ఇంచార్జి వి.సుధాకర్, చైర్మెన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు, మహ-బాదు వినియోగదారుల సంక్షేమ సంఘాలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీపల్ పహాడ్‌లో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**చౌటుప్పల్, మార్చి 15 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ మ్యాచిల్ గత 6 సంవత్సరాలుగా ఆడడం జరుగుతున్నాయి. ఐపీల్ మాదిరిగా పి.పి.ఎల్ క్రికెట్ మ్యాచి 6 టీంలా తో120 ప్లేయర్లు ప్రతి టీం 5 మ్యాచ్లు ఆడవాల్సి ఉంటుంది.పీపల్ పహాడ్ గ్రామంలో శుక్రవారం పి.పి ఎల్ .7.క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ.దోశపాటి జ్యోతి జంగయ్య.ఎన్.రాఘవేంద్ర, సీనియర్ క్రికెటర్ దోసపాటి అశోక్,అశ్విన్ కుమార్.యం.వెంకటేష్ వంశీ. శివ.ఎన్.శంకర్, మహేష్, ఎన్.రాజు,రంజిత్ కుమార్,బద్దం సుధాకర్ రెడ్డి,సిసింద్రీ మహేందర్ రెడ్డి,బాల్ గౌడ్,బి. రాజు,శంకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మైలారపు వెంకన్న సేవలు మరువలేనివి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మైలారపు వెంకన్న సేవలు మరువలేనివని శాసనమండలి సభ్యుడు అలుగు బెల్లి నర్సిరెడ్డి కొనియాడారు .శుక్రవారం యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దివంగత మైలారపు వెంకన్న సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడంలో ,ప్రజా ఉపాధ్యాయ ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొని తన వంతు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమనిధి తరఫున ఆరు లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు, రాజశేఖర్ రెడ్డి, నాగమణి, అరుణ, వెంకటయ్య, దామోదర్, ఇతరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యుఎంసి) నూతన కమిషనర్ గా నియమితులైన అశ్విని తానాజీ వాకడే శుక్రవారం సచివాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రగతికి, కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు, అమలుచేస్తున్న ప్రణాళికలను, కమిషనర్ మంత్రికి వివరించారు. మంత్రి కమిషనర్ కు పలు సూచనలు చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం




**కోదాడ, మార్చి 15 (నినాదం న్యూస్)**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదు పై అవగాహన కల్పించి మాట్లాడారు. 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదు పై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. విద్యావంతులు ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ ఫలాలను తెలుసుకోవాలన్నారు. కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, రమేష్, ప్రిన్సిపాల్ గాంధీ, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పోతుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో వేసవిలో మంచినీటి సమస్య నివారణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను లీకేజీ మరమ్మతులకు, నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా 3 కోట్ల 91 లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను, హ్యాండ్ పంపులను తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో మంచినీటి సమస్యను గుర్తించి నివేదికలు అందజేయాలని అన్ని మండలాలలోని ఎంపీడీవోలను ఆదేశించినప్పటికీ కొన్ని మండలాల ఎంపీడీవోలు జాప్యం వహించారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడితే సంబంధిత ఎంపీడీవో పూర్తి బాధ్యత ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించిన మలహార్ మండల ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జడ్పీ సీఈఓ కు సూచించారు. శుక్రవారం వరకు 82 గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయిలో నివేదికలు అందలేదని సంబంధిత కార్యదర్శులకు వెంటనే షోకజ్ నోటీస్ జారీ చేసి వివరణ అందజేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి కొరత లేకుండా నీరు అందించాల్సిన బాధ్యత ఎంపిడివోలపై ఉందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి నివేదికలు అందజేయాలని తప్పుడు నివేదికలు అందించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంజూరు చేసిన నిధులతో చేపట్టిన మరమ్మత్తులు, పనులకు ఖర్చు చేసిన నిధులు యొక్క నివేదికలు మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ధ్రువీకరణ నివేదికలు అందజేయాలని చెప్పారు. నిధులు మంజూరుపై చేపట్టాల్సిన పనులపై సమగ్ర కార్యాచరణ ఉండాలని ఆయన తెలిపారు. చేపట్టిన పనులకు తప్పక ఎం.బి రికార్డులను నమోదు చేయాలని చెల్లించిననిధులు , చెల్లించాల్సిన నిధులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పనులు పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. నామమాత్రంగా మరమ్మత్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని మరమ్మత్తులు తదుపరి ఎలాంటి మంచినీటి సమస్య రావొద్దని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం సమయంలో పైపులైన్లు పగిలిపోయి లీకేజీలు ఏర్పడే అవకాశం ఉందని కాబట్టి సిసి రోడ్లు



డ్రైనేజీల నిర్మాణం పనులను అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. నాణ్యమైన పైపులు ఇతర సామాగ్రిని ఉపయోగించి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే సకాలంలో స్పందించేందుకు గ్రామస్తుల కు ఫోన్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు. అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల్లో మంచినీటి సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని చెప్పారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునప్రారంభం నాటికి మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి , ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణరావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో 20లక్షల రూపాయల వ్యయంతో సి సి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, గుంటూరు పల్లె గ్రామంలో 4లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, నాగారం గ్రామంలో 10 లక్షల రూపాయలు సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి, సీతంపేట గ్రామంలో 5 లక్షల రూపాయలు సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి, 13.50 రూపాయల తో సి సి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి, ఎల్లపూర్ గ్రామంలో 13.5 లక్షలు రూపాయల, జయగిరి గ్రామంలో 3లక్షల రూపాయలతో సిసి రోడ్, వాటర్ బోర్ల గురించి 2 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి, అన్నాసాగర్ గ్రామంలో 12 లక్షల రూపాయలతో సి సి రోడ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, మడిపల్లి గ్రామంలో 7.5లక్షల రూపాయలతో సిసి రోడ్డు శంకుస్థాపన చేసి, ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేసి, పరీక్షలు బాగా రాయాలని ఆల్ ద బెస్ట్ చెప్పి వారికి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజీ ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమకొండ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి నరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్, వివిధ గ్రామాల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, స్పందించి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
మహిళల భద్రతే లక్ష్యంగా షీ టీం పనిచేస్తుందని సూర్యాపేట షీ టీం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం షీ టీం ల గురించి మహిళలలో అవగాహన పెంచడానికి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బస్టాండ్, షాపింగ్ మాల్స్, కళాశాల పరిసర ప్రాంతాలలో నిరంతర నిఘా ఉంచామని అన్నారు. వేధింపులకు గురవుతున్న మహిళలు నేరుగా షి టీం నెంబర్ 8712686056 మెసేజ్ వాట్స్ అప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో షీ టీం సిబ్బంది ఎల్లారెడ్డి, జాఫర్, శివరాం, సాయి జ్యోతి ,పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు




**పరకాల, మార్చి 15 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ననుసరించి పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మానవ హారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు ఇంట్లో పెద్దలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులకు తెలంగాణ ఓటరు సంకల్ప పత్రం చదివి వినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ ఏవీ బాస్కర్, సీఐ రవిరాజ్, మండల పంచాయతీ అధికారి భాస్కర్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీధర్ ఎలక్షన్ డి.టి ఆర్.ఐ శివ పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ నిర్మాణంకు శంకుస్థాపన



**చౌటుప్పల్, మార్చి 15 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో పలుచోట్ల సీసీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయుటకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు సిసి రోడ్డు పనులు ప్రారంభించుటకు శంకుస్థాపన చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం వార్డు పెద్దలు గోశిక బిక్షపతి, గోశిక మురళి, గోశిక భాస్కర్, బత్తుల అంజయ్య,జగన్,ప్రభాకర్,సుధాకర్,భావానఋషి, ధనుంజయ, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్డీవోగా గూడూరి శ్రీనివాసరావు



**మిర్యాలగూడ, మార్చి 15 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ ఆర్డిఓగా గూడూరి శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై జగిత్యాల వెళ్తున్న ఆర్డిఓ బి.చెన్నయ్య నుండి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై ఆర్డీవోగా మిర్యాలగూడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీఓ బి.చెన్నయ్య జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా(భూ సేకరణ) బదిలీపై వెళ్లారు. కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ రావు 2004లో గ్రూప్-2పోటి పరీక్ష ద్వారా డిప్యూటీ తహసిల్దార్ గా ఎంపికయ్యారు. 2007లో పదోన్నతి పొంది తహసిల్దార్ గా 17 సంవత్సరాల పాటు కరీంనగర్ జిల్లాలోనే పనిచేశారు. 8 నెలల క్రితం పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా (భూ సేకరణ) పని చేశారు. ప్రస్తుతం మిర్యాలగూడకు బదిలీపై వచ్చి మొదటిసారిగా ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు, డిప్యూటీ తహసీల్దార్ హాజీ షరీఫ్, డిఎఓ రాజ్యలక్ష్మి, ఆర్ఐ శ్యాం, జెఎ జమాల్ లు స్వాగతం పలికారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



**చౌటుప్పల్, మార్చి 15 (నినాదం న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో చౌటుప్పల మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా మెంబర్ గోశిక కరుణాకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు కటకం ప్రశాంత్ కోశాధికారి తిరందాజ్ జగన్నాథ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం



**కాటారం, మార్చి 15 (నినాదం న్యూస్)**
ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల కాటారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతల శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు దారం నగేష్, పడకంటి ప్రకాష్, అనంతల రమేష్ బాబు, కంటాల రవీందర్, సదానందం, అల్లాడి శ్రీనివాస్ మద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 29 వ డివిజన్ రామన్నపేటలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేసిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. డివిజన్ లో 30 లక్షల నిధులతో వాసవి కాలనిలో డ్రైన్స్, కల్వర్ట్స్, కొండబత్తుల యుగేందర్ రెడ్డి ఇంటి వద్ద సిసి రోడ్డు నిర్మాణం, దళిత కాలనీ, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులు 12 మందికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి లబ్దిదారులకు అందచేసినారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలో ఈ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డివిజన్ లో పలు కాలనీలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అతి త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేబడతామని డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి తిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, మాజీ కార్పొ రేటర్ బుద్ధ జగన్, సయ్యద్ రఫీ,జి మహేష్, మాజీ కార్పొరేటర్ తోట నవీన్, సయ్యద్ అజగర్, సయ్యద్ హలీం, సంద్ర అశోక్, నలిగంటి వినయ్, కె నగేష్,ఎన్ శ్రీనివాస్, రావుల అరుణ్,ఎస్ డి సలీం, కె పద్మా, మున్సిపల్ డీ ఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల డెడ్‌లైన్ ముగిసింది

- 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదు
- ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సిందే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫైర్

**కరీంనగర్, మార్చి 15 (నినాదం న్యూస్)**
వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చిన గడువు ఇయాల్టితో ముగిసింది. కానీ వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసింది. ఎన్నికల హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది. ఎందుకు అమలు చేయలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "వంద రోజుల్లోనే మహిళలకు ప్రతినెలా రూ.2500 లు ఇస్తామని మోసం చేశారు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఇయ్యనేలేదు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇయ్యలేదు. వృద్దులు, వితంతవులకు చేయూత కింద రూ.4 వేలు ఇస్తామని మోసం చేశారు మరి మీకెందుకు ఓటేయాలి"అని ప్రశ్నించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్ ఈరోజు మధ్యాహ్నం మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పెద్ద లింగాపురం చెరువు నిండుతుంది నీళ్ళు ఎటు పోతుందో అర్థం కావట్లే. పంటలు ఎండిపోతున్నాయి సాగు నీరు గురించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా. పంట మద్దతు ధర మోదీ ప్రభుత్వం వచ్చాకా పెరిగింది. యూరియా బ్యాగు అసలు ధర రూ.2500లు. అయితే సబ్సిడీ మీద మీకు 25 రూపాయలకే మోదీ ప్రభుత్వం అందిస్తోంది రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ఎకరానికి 20 వేల రూపాయలు వరకు సహాయం చేస్తున్నారు.మోదీ ప్రధాని కాకుంటే రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారుతుంది. ఒక్కో రైతు మీద 20 వేల రూపాయలు అదనపు భారం పడుతుంది. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేయడం బాధాకరం. మీ పిల్లల కోసం, ఉద్యోగాల కోసం మేము కొట్లాడినం. కాంగ్రెస్స్ వాళ్లు కొట్లాడకపోయినా మీరు మాత్రం కాంగ్రెస్ కి ఓటు వేయడం న్యాయమా మీరు నన్ను ఎంపిగా గెలిపిస్తే1600 కి.మీ. లు పాదయాత్ర చేసిన నాపై 100 కేసులు ఉన్నాయి.ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. నేటికీ 100 రోజులు పూర్తైంది. మరి హామీలు మాత్రం అమలు కాలే. ఆరు గ్యారంటిల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. వంద రోజుల్లో ఎందుకు 6 గ్యారంటీలను అమలు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పి తీరాల్సింది ఎందుకు కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు. కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న పెన్షన్ పెంచలే. ఇందిరమ్మ ఇళ్లు రాలే. మహిళలకు 2500 రూపాయలు ఎందుకివ్వలేదు గ్యాస్ కనెక్షన్



అందరికీ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పింది. అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే అన్నారు. ఇప్పుడు మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉంటేనే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది.కేంద్ర నిధులు గురించి చెబుతున్నా..తప్పయితే నాపై కేసు పెట్టండి. గ్రామాల అభివృద్ది కోసం మోడి ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుంది. ఈరోజు కూడా సీఐఆర్ఎఫ్ కింద రాష్ట్రానికి రోడ్ల నిర్మాణం కోసం రూ.850 కోట్లు విడుదల చేసింది. గత ప్రభుత్వం సహకరించకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే నిధులొస్తాయనడానికి సీఆర్ఐఎఫ్ నిధుల విడుదలే నిదర్శనం అన్నారు.

## టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాసిన్ భాష



**జగిత్యాల, మార్చి 15 (నినాదం న్యూస్)**
పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శు క్రవారం రోజున సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న పదవతరగతి వార్షిక పరీక్షలను సమయస్ఫూర్తితో, సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్, ఫాన్స్, సీటింగ్ ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తూ, అవసరమైన ఒ. అర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరు కూడా సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు, గాడ్జేస్,అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు నిర్వహించబడుతుంది అని, విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే వారి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను పూర్తిగా పరిశీలించిన (ఫ్రిస్కింగ్) చేసిన పైదపనే కేంద్రంలోకి అనుమతిస్తారు అని తెలిపారు. పరీక్ష కేంద్రంలో టాయ్ లెట్స్ తప్పనిసరిగా బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరీక్ష కేంద్రం మ్యాప్ ఎంట్రన్స్ లో అటికించాలని, ఈ రూం ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చని అన్నారు. ప్రశ్న పత్రాలు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకునే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**జగిత్యాల, మార్చి 15 (నినాదం న్యూస్)**
జిల్లాలో ప్రధాని మోదీజీ పర్యటన సందర్భంగా జగిత్యాల పట్టణంలో జరుగు సభాస్థలి, హెలిప్యాడ్, వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం పరిశీలించారు. అనతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు రఘు చందర్,రవీంద్ర కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# మార్నింగ్ వాక్‌తో రోగాలకు చెక్

**వెల్గటూర్, మార్చి 15 (నినాదం న్యూస్)**
ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.కానీ నేటి ఆధునిక జీవన శైలిలో శారీరక పటుత్వం కోల్పోతున్నారు నేటి యువత.ఉరుకుల పరుగుల జీవితం.. కాలంతో పోటీ పడుతూ సాగే జీవనం.. ఆధునిక యుగంలో జనాల నడత మారుతున్నది.నడకకు ప్రాధాన్యం పెరుగుతున్నది.పట్నాలకే పరిమితమైన ఉదయం పూట నడక పల్లెల్లోనూ తెల్లవారక ముందే రోడ్లు మైదానాలు యువత, వృద్ధులు,మహిళలు అనే తేడా లేకుండా సందడిగా కనిపిస్తున్నాయి.పల్లెల్లోనూ ఎముకలు కోరికే చలిని సైతం లెక్క చేయకుండా వేకువ జామునే నడకకు ప్రాధాన్యం ఇస్తున్నారు.ఆరోగ్యంగా ఉండటం కోసం,అలసట నుండి విముక్తి కోసం,రోగాల భారిన పడకుండా శారీరక పటుత్వం కోసం నడక వైపు మొగ్గు చూపుతున్నారు. ఇలాంటి తరుణంలో ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.నడక పై ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుంది.వెల్గటూర్ మండల కేంద్రంలో తెల్లవారు జామునే జగిత్యాల రోడ్,కోటిలింగాల రోడ్ లలో ఉదయం పూట నడకరుల గుంపులు దర్శనమిస్తున్నాయి. యువకులు,వృద్ధులు,మహిళలు మార్నింగ్ వాక్ తో తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు.ఉదయం పూట నడకతో రోజంతా ఉల్లాసంగా గడుపుతామని,వయసు రీత్యా వచ్చే వ్యాధులను అదుపులో



ఉంచుకోవచ్చని మార్నింగ్ వాకర్స్ పేర్కొంటున్నారు.

**మార్నింగ్ వాక్‌తో ఆరోగ్యం**

గత కొన్నేళ్లుగా మార్నింగ్ వాక్ చేస్తున్నాను.ముఖ్యంగా చలి కాలంలో ఉదయం పూట నడక ఆరోగ్యానికి చాలా మంచిది.నాతో పాటు చాలా మంది ఉదయమే మార్నింగ్ వాక్ చేస్తుంటాం.ఆహ్లాద కరమైన వాతావరణంలో అందరం కలిసి ప్రతీ రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాం.అనారోగ్యం భారిన పడకుండా ఉండాలంటే నడకే మంచిది.

## 40 లక్షల పలికిన జమ్మికుంట వారసంత

- కాంటాక్ట్ దక్కించుకున్న ముద్రవేణ శంకర్



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే పశు వులు,గొర్రెలు,మేకలు వారసంత/తై-బజార్ అంగడి ఫీజులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి వసూలు చేయుటకు శుక్రవారం రోజున ఉదయం 11-30 గంటలకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ యండి. అయాజ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. మున్సిపాలిటి నియమ నిబంధనల ప్రకారం 21 మంది డి.డి.లు సమర్పించి 17 మంది వేలంలో పాల్గొనగా ముద్రవేణ శంకర్ రూ 40 లక్షల16 వేలు అత్యధికంగా వేలం పాట పాడి కాంట్రాక్టు దక్కించుకున్నారు. గత సంవత్సరం 2023-24 ఆర్థిక సంవత్సర%శీ%లో రూ 37 లక్షల65 వేలకు కాంట్రాక్టు దక్కించుకోగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గత సంవత్సరం కంటే రూ 51 వేలు అధికంగా వేలం పాట పాడి రూ40 లక్షల16 వేలు వేలం పాట పాడి కాంట్రాక్టు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపాలిటి మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బోళ్ళ సదానందం కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం
- కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ముష్క వీర రాజు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుపై ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలు రూపొందిస్తూ జిల్లా స్థాయి డిగ్రీ కళాశాలకు దీటుగా గాయత్రి కళాశాలలో అన్ని రకాలుగా విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా క్రీడలు,పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ ప్రత్యేక అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడు ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ప్రిన్సిపాల్ సర్దన కుమారస్వామి మాట్లాడుతూ గాయత్రి కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగులు గా స్థిరపడ్డారని అన్నారు. ఇంటర్వ్యూలలో 70% మంది విద్యార్థులు ఎంపిక అవ్వడం జరిగినదని, ప్రస్తుతం చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు సైతం రానున్న రోజుల్లో క్యాంపస్ ఇంటర్వ్యూ ద్వారా ప్రతి విద్యార్థికి ఉజ్వల



భవిష్యత్తును అందజేసే బాధ్యత తమదే అని తెలిపారు.. అనంతరం విద్యార్థులు జానపద, సినిమా పాటలకు విద్యార్థుల డ్యాన్సులు అందరిని అలరించాయి.. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు..గత విద్యా సంవత్సరంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బహుమతి ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిబాబు, రమేష్, సాగర్, చంద్రయ్య, కరుణ, భాస్కర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులు కాపాడాలి

- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**జగిత్యాల, మార్చి 15 (నినాదం న్యూస్)**
వినియోగదారుల పరిరక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న వినియోగదారుల హక్కులు, రక్షణ చట్టాలను కాపాడాలని జగిత్యాల జిల్లా




అదనపు కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవంను పలు శాఖల అధికారులు నిర్వహించారు. జిల్లా పౌరసరఫరా అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ, తూనికలు, కొలతల అధికారి పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, చౌకధరల దుకాణముల డీలర్లు, ఎల్ పి జి డీలర్లు, పెట్రోల్ బంక్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి

- బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన...



**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్)**
వస్తువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జమ్మికుంట బాల వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా లోకం చైతన్యవంతమై సమాజంలో జరిగే మోసాలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు.తల్లి గర్భంలో ఉన్న పిల్లల నుండి కాటికి పోయే శవం వరకు అందరూ వినియోగదారులేనని వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లో వచ్చినప్పటికీ ప్రభుత్వాలు పగడ్బందీగా అమలు చేయలేకపోవడం వల్ల పాశు పథాస్త్రం లాంటి ఈ చట్టం కూడా మిగతా చట్టాల లాగే నీరు కారిపోతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ చట్టం పట్ల సామాన్య ప్రజలలో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఆమె అన్నారు.దుకాణాలలో మనము కొనుగోలు చేసే వస్తువుల పైన ముద్రించి ఉన్న లేబుళ్లను నిశితంగా పరిశీలించిన తరువాతనే వస్తువులను కొనుగోలు చేయాలని తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆమె సూచించారు.బిల్లులు తీసుకున్నప్పుడే ఏదైనా మోసం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చునని కేసు వేస్తే నష్టపోయిన వినియోగదారులకు కోర్టు ఖర్చులతో సహా నష్టపరిహారం చెల్లిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి బాలవికాస సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు చేయూత నందించిన దాతలు



**కరీంనగర్, మార్చి 15 (నినాదం న్యూస్)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మానకొండూరులో నిన్న జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో పలువురు దాతలు పాఠశాల కోసం చేయూతను ప్రకటించారు.పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం కొరకు పూర్వ విద్యార్థి డా కన్నా వెంకన్న యు.ఎస్ఎ ఒక లక్ష రూపాయలు అందజేయనున్నట్లు ప్రకటించారు.పాఠశాలలోని1988-89 విద్యార్థులు పాఠశాలకు వేదిక 30 వేల తో నిర్మాణం చేయుటకు ప్రకటించారు. పాఠశాల వార్షికోత్సవ ఖర్చులకు గాను 5000 నగదు అందించారు.పాఠశాల వార్షికోత్సవ ఖర్చులకు గాను 2000-01 పూర్వ విద్యార్థులు పది వేలు 10000 నగదును ప్రధానోపాధ్యాయులకు వేదికపై అందజేశారు.పదవ తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధిస్తే నగదును 2000 చొప్పున నగదు అందించుటకు వంగల శ్రీధర్ ప్రకటించారు.పూర్వ పాఠశాలపై విద్యార్థులపై అభిమానాన్ని చూపెడుతున్న దాతల దాతృత్వాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రగోతం రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఎంఈఓ మధుసూదనాచారి, పూర్వ విద్యార్థి అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

- చదువుకు పేదరికం అడ్డు కాదు..
- పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలి
- తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గర్వపడేలా ఫలితాలు రావాలి
- హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 15 (నినాదం న్యూస్)**
చదువుకు పేదరికం అడ్డు కాదని చదువుకోవాలని తపన ఉంటే మౌలిక సదుపాయాలు కల్పించడానికి అండగా ఉంటానని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్ అన్నారు..శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే పదవ తరగతి పరీక్షల కు హాజరవుతున్న విద్యార్థులకు జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,



వాటర్ బాటిల్స్‌ని పంపిణీ చేశారు...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వొడితల ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనాభ్యసించే విద్యార్థుల కోసం పరీక్ష పాడ్స్ ఇతర సామాగ్రిని అందించిన సరిత-జైపాల్ రెడ్డి లను అభినందించారు..కష్టపడి చదివి తల్లిదండ్రులకు విద్య నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన సూచించారు. అన్నివేళలా విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఆదనపు గదుల నిర్మాణం కొరకు నిధులు కూడా మంజూరు చేస్తామని అన్నారు..పాఠశాలకు ఎలాంటి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం హుజరాబాద్ ఎం ఈ ఓ కేతిరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధిస్తే తన వంతుగా ప్రోత్సాహం బహుమతి కింద 5116 రూపాయలు ప్రతి విద్యార్థికి అందజేస్తానని అన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఇ.ఓ. కె. వెంకట నరసింహారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు సమ్మి రెడ్డి , బాలికల జిల్లా ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తిరుమల, జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు సరిత జయపాల్ రెడ్డి ఎంపీటీసీ సింగపూర్,రిటైర్డ్ హెడ్మాస్టర్ రత్నం, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, యేముల పుష్పలత, కిరణ్ తో పాటు పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# అవని

## బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?



### ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు

బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారు చేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

## గుడ్డు-పాలు
# ఇందులో ఏది ఆరోగ్యకరం

**గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం.**

ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి. హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిలీ గ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ A, విటమిన్ B2, విటమిన్ B12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి.

ఒక కప్పు పాలలో ఎ లాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ B 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చి నట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి.



# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా




నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహిం చిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటు న్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. %జూు×ణ%-19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు**

రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి

రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఎన్నికలకు ముందు
# ప్రభుత్వం కీలక నిర్ణయం



### ఈవీ కొనుగోలుపై రూ.50 వేలు సబ్సిడీ

దేశంలో ఇ-వాహనాలను ప్రోత్సహించేందుకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కొత్త పథకాన్ని ప్రకటించింది. ఏప్రిల్ 2024 నుండి జూలై 2024 వరకు (నాలుగు నెలలు) అమలు అయ్యే ఈ పథకం కోసం రూ.500 కోట్లు ఖర్చు చేస్తారు. ఈ ప్రాజెక్ట్ ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాల కోసం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వేగవంతమైన స్వీకరణ, తయారీ కార్యక్రమం రెండవ దశ మార్చి 31, 2024తో ముగుస్తుంది. ఇ-వెహికల్ ప్రమోషన్ స్కీమ్ 2024 (ఇఎమ్ పిఎస్ 2024)ను ప్రకటించిన సందర్భంగా భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే మాట్లాడుతూ దేశంలో ఇ-వాహనాలను ప్రోత్సహించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**3 లక్షల మందికి సబ్సిడీ**

ఈ పథకం కింద ఒక్కో ద్విచక్ర వాహనానికి రూ.10,000 సాయం అందిస్తారు. సుమారు 3.3 లక్షల ద్విచక్ర వాహనాలకు సహాయం అందించడం దీని లక్ష్యం. చిన్న మూడు చక్రాల వాహనాల (ఈ-రిక్షా, ఈ-కార్ట్) కొనుగోలుకు రూ.25,000 వరకు సహాయం అందించబడుతుంది. అటువంటి 41,000 కంటే ఎక్కువ వాహనాలు చేర్చబడతాయి. పెద్ద త్రీవీలర్‌ను కొనుగోలు చేస్తే రూ. 50,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది. -2 కింద సబ్సిడీ మార్చి 31, 2024 వరకు లేదా నిధులు అందుబాటులో ఉండే వరకు విక్రయించబడే ఇ-వాహనాలకు అర్హత పొందవచ్చు.


**ది ఒప్పందం**

అంతకుముందు, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ రూర్కీ ఆవిష్కరణలను ప్రోత్సహించడం, ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 24.66 కోట్లు, మంత్రిత్వ శాఖ అందించిన మొత్తం గ్రాంట్ రూ. 19.87 కోట్లు, పరిశ్రమ భాగస్వాముల నుండి రూ. 4.78 కోట్ల అదనపు సహకారం.

**ఇలా ప్రయోజనం పొందండి**

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి, కేంద్రం 1 స్కీమ్‌ను ప్రారంభించిందని, దానిని %ఖీూవీజు% 2 పథకం పేరుతో పొడిగించింది. ఈ పథకంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం, ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ వాహనాల కొనుగోలుపై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని ఇస్తాయి. వాహన కొనుగోలుదారు ఈ సబ్సిడీ ప్రత్యక్ష ప్రయోజనాన్ని పొందుతారు.

## ఆ నగరాల్లోనే
# వాహన దొంగతనాలు ఎక్కువ



భారతదేశంలో ఇటీవల కాలంలో కార్లు, బైక్లల దొంగతనాలు పెరుగుతున్నాయి. అకో నివేదిక ప్రకారం గత సంవత్సరంతో పోల్చితే 2023లో భారతదేశంలో ఈ వాహనాల దొంగతనాలు పెరిగాయి. అయితే దొంగతనం రేటు నగరం, వాహనంపై ఆధారపడి ఉంటుంది. దేశంలోని అన్ని నగరాల కంటే ఢిల్లీలోనే అత్యధిక వాహనాల చోరీలు జరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. దొంగిలించిన వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని తర్వాత చెన్నై రెండవ స్థానంలో ఉంది. బెంగళూరు మూడవ స్థానంలో ఉంది. అయితే హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా నగరాలు వాహనాలకు అత్యంత సురక్షితమైన నగరాలుగా పరిగణిస్తున్నారు. ఈ నేపథ్యంలో అకో నివేదిక గురించి వివరాలను తెలుసుకుందాం. 2023లో ప్రతి రోజూ 105 వాహనాల దొంగతనాల కేసులు నమోదవుతున్నందున న్యూఢిల్లీ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుంటే రాజధానిలో ప్రతి 14 నిమిషాలకు ఒక వాహనం దొంగిలిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఉత్తమ్ నగర్, భజన్పురా, షాహదారా, పట్పరగంజ్ వాహనాల యజమానులకు దొంగతనం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంది. భవనాలు, కాలనీల్లో పార్కింగ్ స్థలం లేకపోవడమే దొంగతనాలు ఎక్కువగా జరగడానికి కారణమని నివేదికలు వెల్లడిస్తున్నాయి. వాహన భాగాలు విడిభాగాల కోసం అభివృద్ధి చెందుతున్న రెండో మార్కెట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కొన్ని కార్ల మోడల్స్ కూడా చాలా తరచుగా దొంగిలిస్తున్నారు. భారతదేశంలో అత్యధికంగా దొంగిలించిన కార్ల జాబితాలో మారుతి సుజుకి, హ్యుందాయ్ వంటి దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్ల మోడల్స్ ఉన్నాయి. లిస్ట్‌లో టాప్ పొజిషన్లో వ్యాగన్ఆర్, పొడవాటి బాయ్ హ్యాచ్‌బ్యాక్, స్విఫ్ట్ తర్వాతి స్థానంలో ఉంది. మూడు, నాలుగో స్థానాలను దక్షిణ కొరియా దిగ్గజం క్రెటా, గ్రాండ్ ఐ10 నుంచి రెండు మోడల్స్ కలిగి ఉన్నాయి. మారుతి సుజుకి డిజైర్ ఈ జాబితాలో ఉన్న ఏకైక సెడాన్ ఈ కారు ఐదో స్థానంలో ఉంది.

## సామాన్యులకు షాకింగ్..
# పెరగనున్న 800 రకాల మందుల ధరలు

**ఇందులో ఈ సాధారణ మెడిసిన్ కూడా..**

ద్రవ్యోల్బణం ఉవ్వెత్తున ఎగసిపడుతుండగా, సామాన్యుల టెన్షన్‌ను పెంచేస్తున్నాయి. మీరు ఇప్పుడు ద్రవ్యోల్బణం తలనొప్పిని కూడా భరించలేరు. వచ్చే నెల 1వ తేదీ నుంచి రోజు వారీ సాధారణంగా వినియోగించే మెడిసిన్ రేట్లు పెరగనున్నాయి. ఇందులో పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్స్‌తో సహా ఇతర మందులు ఉన్నాయి. 800 మందుల ధరల పెంపుతో పేదలు, సామాన్యుల జేబులపై భారం పడనుంది. వార్షిక టోకు ధరల సూచిక ప్రకారం.. ధరల పెంపు ప్రభుత్వం నుండి అనుకూలమైన ఆమోదం పొందవచ్చు. ముడిసరుకు ధరలు పెరగడం, ద్రవ్యోల్బణం కారణంగా మందుల ధరలను పెంచాలని ఫార్మా పరిశ్రమ డిమాండ్ చేసింది.

**ధరలు ఎంత పెరుగుతాయి..**


హెూల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం.. .0055% వరకు ధరల పెంపునకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ కింద ఔషధాల రేట్లు 2022, 2023లో 10 శాతం, 12 శాతం పెంపు నమోదు అయ్యింది. అందువల్ల ఈ పెరుగుదల తదనుగుణంగా స్వల్పంగా ఉంటుంది.

**800 కంటే ఎక్కువ మందులు ఖరీదైనవి**

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర మందుల ధరలు విపరీతంగా మారాయి. ఇప్పుడు ఈ తాజా పెంపు తర్వాత వినియోగదారులు అవసరమైన మందుల కోసం షెల్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తయారు చేయబడిన జాతీయ అవసరమైన ఔషధాల జాబితాలో సర్దుబాటు చేసిన ధరలలో 800 కంటే ఎక్కువ మందులు ఉన్నాయి. నియమం ప్రకారం, షెడ్యూల్ చేయబడిన ఔషధాల ధర మార్పులు సంవత్సరానికి ఒకసారి అనుమతించబడతాయి. అవసరమైన మందుల జాబితాలో సాధారణంగా ఎక్కువగా ఉపయోగించే మందులు ఉన్నాయి. ఈ మందుల ధరలను ప్రభుత్వమే నియంత్రిస్తుంది.

# మార్కెట్

## పేటీఎం ఫాస్టాగ్ ఉందా?
# ఫాస్టాగ్ కొనుగోలు చేయాల్సిందే..!



పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను మూసేయాలని ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశించిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) తన ఫాస్ట్‌ట్యాగ్ జారీ చేసే ఎన్‌బీఎఫ్‌సీల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను తొలగించింది. ఎన్‌హెచ్ఏఐ ఫాస్టాగ్ జారీ చేసే వారి నవీకరించబడిన జాబితాను విడుదల చేసింది. కార్ ఓనర్‌లకు ఫాస్ట్‌ట్యాగ్‌లను అందించడానికి అర్హత కలిగిన 39 బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు నవీకరించబడిన జాబితాలో ఉన్నాయి. పేటీఎంపేమెంట్స్ బ్యాంక్ గడువును ఫిబ్రవరి 29 నుంచి మార్చి 15 వరకు పొడిగించాలని ఆర్‌బీఐ నిర్ణయం తీసుకున్నప్పటికీ ఫాస్టాగ్స్ పరస్పరం మార్చుకోలేమని దాని ఎఫ్ఏక్యూలో పేర్కొంది. కస్టమర్‌లు తమ ఫాస్టాగ్ ఖాతాలను పీపీబీఎల్‌తో మూసివేసి, వాపసు కోసం దరఖాస్తు చేసుకోవాలి. వారు మరొక బ్యాంకు నుండి కొత్త ఫాస్టాగ్‌ని పొందాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఫాస్టాగ్ కొనుగోలుకు సంబంధించిన కీలక విషయాలను తెలుసుకుందాం.

**ఎన్‌హెచ్ఏఐ ఆమోదించిన బ్యాంకులివే**

ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, కాస్మోస్ బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఫినో పేమెంట్ బ్యాంక్, డోంబివిలి నగరి సహకార్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, జే అండ్ కే బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, నాగ్‌పూర్ నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్, పంజాబ్ మహారాష్ట్ర బ్యాంక్, లివ్ క్విక్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సరస్వత్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, ది జల్గావ్ పీపుల్స్ కో-ఆప్ బ్యాంక్, యూసీఓ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, త్రిసూర్ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ బ్యాంక్, యస్ బ్యాంక్. ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ తొలగించిన తర్వాత పీపీబీఎల్ నుంచి మునుపు ఫాస్ట్‌ట్యాగ్‌ని కొనుగోలు చేసిన చాలా మంది వాహన యజమానులు ఇప్పుడు ఏదైనా ఇతర జారీ చేసే బ్యాంకు నుండి ఫాస్ట్‌ట్యాగ్‌ని కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

## పట్టణ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు..



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):**
పట్టణ అభివృద్దే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు స్పష్టం చే శారు. ఈ మేరకు మండల కేంద్రంలోని 11వ వా ర్డులో 2.5 లక్షలతో చేపట్టిన సిసి డ్రైనేజ్ నిర్మా ణ పనులు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ హాజరై శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుల్తా నాబాద్ను సుందరంగాదిద్దడంలో భాగంగా సిసి డ్రైన్ను ప్రారంభించామని,పట్టణ అభివృద్ధి ప్రధా న లక్షమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్,మున్సి ప ల్ కమిషనర్ లను కౌన్సిలర్ రేవెల్ల తిరుపతి ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ వేణుమాధవ్ ,కౌన్సిలర్లుకూకట్ల గోపి, చింతల సునీత రాజు,దున్నపోతుల రా జయ్య, పసిడ్ల మమత సంపత్ తో పాటు ప్రజ లు పాల్గొన్నారు.

## తై బజార్‌ను దక్కించుకున్న పొన్నం శ్రీనివాస్ గౌడ్

### -13 లక్షల రూపాయలు పలికిన తై బజార్ వేలం



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):**
మున్సిపల్ తై బజార్(2024-25) సంవత్సరం వేలం పాట 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీ నివాస్ కు దక్కిందని కమిషనర్ కట్ల వేణు మాధ వ్ తెలిపారు. శుక్రవారం మం డల కేంద్రంలోని స మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాటను నిర్వహించారు. వేలం పాటకు హా జరైన ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా సర్కారు పా టకు అదనంగా 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ పాడి దక్కించుకున్నారు. దీంతో తైబజా ర్ వేలం పాట పూర్తయినట్లు చైర్ పర్సన్ పేర్కొ న్నారు.

## మెరుగైన ఫలితాల కోసం దృష్టి పెట్టండి

### -అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఎంపీపీ బాలాజీ రావు



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):**
పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం దృష్టి పె ట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు విద్యార్థు లకు సూచించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల,గర్రెపల్లి గ్రామాలలో గ్రం థాలయాలు(పబ్లిక్ రీడింగ్ రూమ్) అదనపు కలెక్టర్,ఎంపీపీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాల కోసం దృష్టి పెట్టాలని, అం దులో భాగంగానే పబ్లిక్ రీడింగ్ ఏర్పాటు చేశా రని పోటీ పరీక్షల్లో సిద్ధమయ్యే విద్యార్థులకు ఉ పయోగకరంగా పుస్తకాలు అందుబాటులో ఉం టాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ది వ్య దర్శన్ రావు,ఎంపీటీసీ పులి అనుష, ఎం పీఓ ఫయాజ్ అలీ, గ్రామ సెక్రెటరీ ప్రశాంత్ అం గన్వా డిలతో పాటు యువత పాల్గొన్నారు.

## ఓసిపి-1 ఉపరితల గనిని సందర్శించిన జిఎం, ఆర్ అండ్ డి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 నినాదం న్యూస్:**
సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గనిని శుక్రవారం జనరల్ మేనేజర్ ఆర్ అండ్ డి, ఎస్టేట్స్ ఎస్.డి.ఎం. సుభాని సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుండి నడుస్తున్న పనులను, అర్జీ ఉపరితల గని పనులను పరిశీలించారు. భద్రత, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలు, ప్రణాళికల వివరాలను అర్జీ-3 జీఎం ఎన్. సుధాకర రావు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ లు వివరించారు. వారు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవాలని, అందుకు తగిన చర్యలను చేపట్టాలని అన్నారు. వారి తో పాటు ప్రాజెక్ట్ ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్యనియామకాల పత్రాల అందజేత

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 నినాదం న్యూస్:**
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ ఫిట్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 13 మందికి కారుణ్య నియామకాల పత్రాలను శుక్ర వారము జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ -3 జీఎం ఎన్. సుధాకర రావు, ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు, మీ కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వో.టు.జి.ఎం జీ.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి.రావు, ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాసరావు, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ గ్రంధి శ్రీనివాస్, డి.వై.పి.ఎం లు కే. మారుతి, గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతించరాదు
- పరీక్షల దృష్ట్యా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలి




**పెద్దపల్లి, మార్చి 15 (నినాదం న్యూస్):**
జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవితో కలిసి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా వ్యాప్తంగా 7,728 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని వీరి కోసం 45 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రాన్ని ముందస్తుగా పరిశీలించి విద్యార్థులకు అవసరమైన వసతులను చెక్ చేసుకోవాలని ప్రతీ పరీక్షా కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్ సిబ్బంది తనిఖీ చేయాలని విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ ఏర్పాట్లు చేయాలని పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సీటింగ్ ఆరెంజ్మెంట్ వివరాలను అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, సైన్స్ పరీక్ష మాత్రం మార్చి 26, 28 తేదీలలో ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం మధ్యాహ్నం నడపాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని పరీక్షకు అరగంట ముందు పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు హాల్ టికెట్ లను వెబ్ సైట్ %ఎంఫ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% లో ఉంచామని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్ లో త్రాగునీరు అందించాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని, ఈ నిబంధన విద్యార్థులకు, పరీక్ష నిర్వహిస్తున్న సిబ్బందికి అందరికీ వర్తిస్తుందని, పరీక్ష హాల్ లోపలికి ఎవ్వరూ సెల్ఫోన్ తీసుకొని వెళ్లవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం లోనికి అనుమతించే ముందు విద్యార్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన మేర సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష జరుగుతున్నప్పుడు ఫ్లైయింగ్ స్క్వాడ్ చే తనిఖీలు నిర్వహించాలని, ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో వైద్య బృందం అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో గల జిరాక్స్ షాపులను పరీక్షా సమయంలో మూసివేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# కాపుల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావుకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, మార్చి 15 (నినాదం న్యూస్):**
మున్నూరు కాపుల కల నెరవేరుస్తూ తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పా టు చేయడం పట్లమండల,పట్టణ మున్నూరు కాపు నాయకులుహర్షంవ్యక్తం చేశారు. ఈ మేర కు సీఎం రేవంత్ రెడ్డి మున్నూరు కాపు సంక్షే మం కోసం కాపు కార్పొరేషన్ ప్రకటించడం పట్ల శుక్ర వారం సుల్తానాబాద్ మున్సి పల్ చైర్ ప ర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,పట్టణ మున్నూ రు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ లతో పాటు సంఘం నా యకులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను కలిసి కృతజ్ఞతలు తెలిపి శా లువ తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా మున్నూరు కాపు పట్టణ సంఘం తరపున సీఎం శ్రీ రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ శాఖ మంత్రి కొండా సురే ఖమురళీ,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,మండల,పట్టణ మున్నూరు కాపు సంఘ నాయకులు కృతజ్ఞ తలు తెలిపారు

# పెరిగిద్ద హనుమన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



**సుల్తానాబాద్, మార్చ్ 15 (నినాదం న్యూస్):**
పెరిగిద్ద హనుమాన్ ఆలయ అభివృద్ధికి నిర్విరా మకృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేప ట్టిన చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి స్పష్టం చేశా రు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలోని పెరిగిద్ద హనుమాన్ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం కరీంనగర్ దేవాలయశాఖ అధికారినీ సుజాత రె డ్డి ప్రమాణ స్వీకారంకార్యక్రమాన్ని నిర్వహించా రు. డైరెక్టర్లుగా కత్తెర్ల పోచమల్లు,కోట శ్రీనివాస్, న్యాతరి సాయిరాం,పిడుగు విమలలచే ప్రమా ణ స్వీకారం నిర్వహించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో దేవాలయ చై ర్మన్ బాధ్యతలు అప్పగించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో రానున్న రోజుల్లో ఆ లయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అ నంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,వార్డు కౌన్సిలర్ చింతల సునీత రా జు, సింగిల్ విండో చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్, కాంగ్రె స్ పార్టీ శ్రేణులుమినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్,కుమార్ కి షోర్ లతో పాటుపలువురు చైర్మన్ పాలకవర్గ స భ్యులను పూల మాలలు శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేణు గోపా ల్ స్వామి ఆలయ చైర్మన్ పల్ల మురళి,మాజీ ఎంపిటిసి అమిరిశెట్టి రాజలింగు,దూడం రమే ష్,రౌతు సూరితోపాటు కాంగ్రెస్ నాయకులు అ ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుందిల్ల గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభించిన రామగిరి ఎంపీపీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 నినాదం న్యూస్:**
రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులకు సుందిల్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్, ముస్కుల నరేందర్ రెడ్డితో కలిసి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ప్రారంభించారు. ఐటి పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్ధిల్ల శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన నిధులతో రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి రామగిరి మండల ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల కన్వనర్ పెర మహేశ్వర్ రావు మరియు గ్రామ ఎం పి టి సి జనగామ బుచ్చి బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ క్రిష్ణ స్వామి, భూమి పూజ చేసి కొబ్బరి కాయలు కొట్టీ పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికీ మంత్రి శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు, ఎం పి టి సి జనగామ బుచ్చి బాబు, గ్రామ శాఖ అధ్యక్షడు జనగామ కృషన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం సది, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, మాజీ సర్పంచ్ లు గోపాలరెడ్డి, స్వామి, మాజీ ఉప సర్పంచ్ సమ్మయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రవి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం





## ఆటపాటలతో అలరించిన విద్యార్థుల నృత్యాలు

**జమ్మికుంట,మార్చి15( నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపోమంటూ పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ మున్సిపల్ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఇతర విద్యార్థుల కు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి పాఠశాల నుండి వెళ్తూ ఉంటారని మంచి ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షలన్నీ భయపడి రాయకుండా ఇష్టం తో రాయాలని సూచించారు. అనంతరం నృత్యాలతో, గీతాలతో, స్లామ్ పుస్తకాలతో, ఒకరికొకరు ఉండిపోయేలా విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తపరచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఉపాధ్యాయులు శంకర్ సారయ్య శ్రీధర్ రెడ్డి నవీన్ శ్రీనివాస్ రాజకుమార్ మోహన్ రమేష్ పూర్ణేందర్ దేవిక మానస రాజు రాధిక పాల్గొన్నారు.

## గోదావరిఖని లేబర్ కార్యాలయం పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 నినాదం న్యూస్:**
గోదావరిఖని లేబర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ఉన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ జనరల్ సెక్రెటరీ కుసుమ సురేష్ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్యాలయం పై కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు. ఇప్పుడున్న లేబర్ అధికారి సకాలంలో మా కార్మికులకు లేబర్ కార్డు క్లెయిమ్స్ రూపాయి ఆశించకుండా సకాలంలో అందిస్తున్నారని అన్నారు. ఇంతకు ముందున్న అధికారి ఆఫీస్ కి వెళ్లిన పనులు జరిగేవి కావని, ఇప్పుడున్న అధికారి ఒక ఫోన్ కాల్ తోనే స్పందిస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, జిల్లా కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ, వెంగళ రాములు, కోయాడ సంపత్, గాదె సారయ్య, రొడ్డ రాములు, రాయమల్లు సంతోష్ విష్ణువర్ధన్ రోశయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.


## పాఠకుల కోసం జిల్లా కేంద్రంలో గ్రంధాలయ ప్రారంభోత్సవం!



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి15 (నినాదం న్యూస్)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని శుక్రవారం రోజున జిల్లా ఇన్చార్జీ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి 50 లక్షలతో అన్ని హంగులతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి ,జెడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి ,దాసరి వేణు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కొమరం భీం స్టడీ సర్కిల్ను సందర్శించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ ,జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, డిఆర్ఓ లోకేశ్వరరావు ,అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డిపిఓ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలు

### -చైర్ పర్సన్‌పై అసభ్య పదజాలం వాడిన మహిళా కౌన్సిలర్




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 15 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించారు. చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో పలు తీర్మానాలను ఆమోదించారు. మున్సిపల్అత్యవసర సమావేశం మొదలైన అప్పటినుండి ఆద్యంతం వాడి వేడి చర్చలతో రసభసాగా మారింది. మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించాల్సిన అత్యవసర సమావేశం ఉదయం11గంటలకే హడావుడిగా ప్రారంభించారు. కాగా ఈ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ లేకపోవడం గమనార్హం. ఈ సమావేశంలో వేసవికాలం దృష్ట్యా పట్టణ ప్రజల సౌకర్యార్థం మంచినీటి కొరత నివారించేందుకు బోర్ వెల్ మెటీరియల్ నిర్వహణకు ముందు జాగ్రత్తగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.

అమిత్ రెడ్డి చేరికకు ప్రతిపాదన

# వచ్చిన మాట వాస్తవం..

- ఎన్నికల సమయంలో రకరకాల ఊహాగానాలు రావడం సాధారణం.
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి..



**నల్గొండ బ్యూరో, మార్చి 15(నినాదం న్యూస్):** కాంగ్రెస్ లో అమిత్ రెడ్డి చేరికకు గతంలో ప్రతిపాదన వచ్చిన మాట వాస్తవమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని తన క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రకరకాల ఊహాగానాలు రావడం సాధారణమన్నారు.కానీ ఆ తరువాత ఎటువంటి చర్చ లేదన్నారు. వివిధ కారణాల రీత్యా మా తనయుడు అమిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ నుండి వెనక్కి తగ్గారు. స్థానిక పరిస్థితులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల తీరుతో నిర్ణయం మార్చుకున్నారని, ఎమ్మెల్యే కేంద్రంగా పార్టీని నడపడం నిర్మాణం లోపాల వల్లే నేతలు పార్టీ వీడుతున్నారనే చర్చ నడుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మా సమీప బంధువని వేం నరేందర్ రెడ్డితో మా తనయుడు అమిత్ భేటీలో రాజకీయ అంశాలు చర్చకు రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 100 రోజుల పాలన విషయంలో ప్రజల్లో సానుకూలత ఉంది.ప్రజల అభిప్రాయమే నా అభిప్రాయని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.

# భద్రాద్రి పవర్ పాయింట్ నిర్మాణంపై విచారణ

- గోదావరి నీరు వాతావరణం కలుషితం
- సూపర్ క్రిటికల్ సబ్ క్రిటికల్‌పై విచారణ
- డిప్యూటీ సీఎం విచారణలో కొత్తకోణం



**మణుగూరు మార్చి 15 ( నినాదం న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామం వద్ద గత ప్రభుత్వం నిర్మించిన భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం పై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది ఇటీవల మణుగూరు ప్రాంతంలో పర్యటించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క భద్రాద్రి పవర్ ప్లాంట్ ను సందర్శించి పలు అనుమానాలపై అక్రమాలపై జెన్కో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు నిర్మాణం పనుల్లో లోపం భూయిష్టంగా ఉన్న పనులను పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు 2017 సంవత్సరం మార్చి 31న అప్పటి రాష్ట్ర ప్రభుత్వము 9 వేల కోట్లు వ్యయంతో పవర్ ప్లాంట్ నిర్మించేందుకు గుత్తేదారు బీహెచ్ఈఎల్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది ఒప్పందంలో ఒక్కొక్క యూనిట్ 270 అలాగే నాలుగు యూనిట్లు కలిపి 10 80 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ కి ఒప్పందం కుదుర్చుకున్నారు ఆ తరుణంలో పర్యావరణ శాఖ వారి ఆదేశాలకు అనుగుణంగా కాలుష్య రహిత ప్లాంట్ గా నిర్మించేందుకు బీహెచ్ఈఎల్ కంపెనీతో సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ నిర్మించేందుకు అగ్రిమెంట్తో ఒప్పందం కుదిర్చుకున్నారు కానీ నిర్మాణం సమయంలో బిహెచ్ఎల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై సబ్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారని బట్టి పేర్కొన్నారు సూపర్ క్రిటికల్ కు సబ్ క్రిటికల్ కు మధ్యనున్న సాంకేతిక నిపుణుల సహాయంతో అవకుతావకులపై విచారణ చేపట్టారు ఇందులో గుత్తేదారి బీహెచ్ఈఎల్ కంపెనీ యాజమాన్యం దగ్గర ఉన్న స్క్రాప్ మెటీరియల్ను సబ్ క్రిటికల్ ప్లాంట్ కి వినియోగించినట్లు విచారణలో తేలిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలియజేశారు దీంతో ఈ పవర్ ప్లాంట్ నుంచి విస్తృతంగా కలుషితమైన పొగ బూడిద వెదజల్లుతుందని ఆయన పేర్కొన్నారు అలాగే యాష్ ప్లాంట్ నుంచి విడుదలయ్య కలుషిత నీరు గోదావరి నదిలో కలవడంతో నదిలో నీళ్లు కూడా ఖచ్చితంగా మారిపోయి ఆ నీళ్లు సేవించిన వాళ్ళకి అనేక రోగాలు బారిన పడుతున్నట్లు చుట్టుపక్కల గ్రామాల వారు బట్టి ఫిర్యాదులు అందించారు దీంతో బట్టి సూపర్ క్రిటికల్ వదిలేసి సౌక్రిటికల్గా నిర్మించడం పై దృష్టి సారించినట్లు తెలుస్తుంది ఈ ప్రాంతంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు పవర్ ప్లాంట్ లో అనేక సాంకేతిక లోపాలు క్రిటికల్గా ఉన్నటువంటి లోపాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు బాధ్యులైన అధికారులపై కూడా పూర్తి విచారణ చేపట్టి కట్టెనిచర్లో తీసుకుంటామని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తుంది .

# చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయం

## భూమి, నీటి, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు: మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ బ్యూరో,మార్చి 15(నినాదం న్యూస్):** చెత్తను వేరు చేసి రీసైకిలింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడంతోపాటు, భూమి కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని రాష్ట్ర రోడ్ల ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం నల్గొండ కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్లో వావ్ ఐటీసీ మరియు మారి నల్గొండ మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో చెత్తను వేరు చేసే పద్ధతులు ఆ చెత్త ద్వారా ఆదాయాన్ని సంపాదించే పద్ధతులపై సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాల గురించి మున్సిపల్ కార్మికులు, రిసోర్స్ పర్సన్స్ లకు ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పించారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నల్గొండ మున్సిపాలిటీలో మొదలు పెడుతున్నందుకు ఐటిసి ప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు .చాలా మంచి కార్యక్రమమని, దీంతో చాలా లాభాలు ఉన్నాయని, మున్సిపల్ కార్మికులకు వేతనంతో పాటు ,దీని ద్వారా అదనపు ఆదాయము సమకూర్చుకునే అవకాశం ఉందని ,ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తన వంతు పూర్తి సహకారం ,సమయం కేటాయిస్తానని చెప్పారు.





"అనంతరం నా చెత్త నా బాధ్యత" అనే పేరుతో చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాలతో కూడిన గోడపత్రికను కలెక్టర్ హరిచందన తో కలిసి ఆవిష్కరించారు .చెత్త సేకరించే సమయంలో ఎటువంటి విధానాలు అమలు చేస్తున్నారని మున్సిపల్ కార్మికులను రిసోర్స్ పర్సన్స్ ని మంత్రి అడిగి తెలుసుకున్నారు . జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ప్రస్తుతానికి తడి చెత్త,, పొడి చెత్త వేరు చేస్తున్నప్పటికీ వాటిని పర్ఫెక్ట్ గా వేరు చేసి రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు.చెత్తను సేకరించడం, రీసైకిలింగ్ చేయడంలో మధ్యప్రదేశ్



రాష్ట్రంలోని ఇండోర్ నగరం దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని, అక్కడ చెత్తను సేకరించడానికి ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాలు ఉంచుతారని, ఎక్కడికి అక్కడ గ్రేడింగ్ చేసి రీసైక్లింగ్ చేయడంలో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు.

నల్గొండ పట్టణాన్ని సైతం దేశంలో నెంబర్ వన్ స్థానం పొందెలా ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నల్గొండ ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఐటీసీ ప్రతినిధి ఉమాకాంత్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మండల నాయకులతో పాటు , అధికారులు మున్సిపల్ రీసెర్చ్ పర్సన్లు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్యూయెట్ సినిమా నుంచి

# లుక్ విడుదల



ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15 శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి



టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.


హ్యాష్ ట్యాగ్ వాడకంలో

# ప్రభాస్ రికార్డ్

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.




# రామ్‌చరణ్ మూవీ పేరు అదేనా ?




స్టార్ హీరో రామ్ చరణ్- బుచ్చిబాబు కాంబోలో ఓ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన వచ్చి చాలా రోజులైంది. దీంతో అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన వార్తను రామ్ చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు మార్చి 20న ప్రకటించనున్నారట. ఆరోజే పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఈ టైటిల్‌ను ఎన్టీఆర్ సినిమా కోసం బుచ్చిబాబు రిజిస్టర్ చేశారని.. ఇప్పుడు అదే పేరును రామ్ చరణ్ సినిమాకు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. కియారా అద్వాణీ హీరోయిన్. దీని షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది.

నినాదం సినిమా

# మంచి సినిమా అయితే ఆడుతుంది

## సౌత్.. నార్త్ తేడా లేదన్న బన్నీ



మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్టీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741